LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,197 | పేజీలు -12 | శనివారం -16 - మే - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com


విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జ్‌లు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## తైవాన్‌పై అతి చేస్తే యుద్ధమే

●అంతా ఓకె కానీ తైవాన్ విషయంలో కలుగచేసుకున్నా, అతిగా వ్యవహరించినా దుష్పలితాలు తప్పవని ట్రంప్‌ను చైనా అధినేత జి జిన్‌పింగ్ కటువుగా హెచ్చరించారు.



అంతా ఓకె కానీ తైవాన్ విషయంలో కలుగచేసుకున్నా, అతిగా వ్యవహరించినా దుష్పలితాలు తప్పవని ట్రంప్‌ను చైనా అధినేత జి జిన్‌పింగ్ కటువుగా హెచ్చరించారు. మిగతా 2లో

## ఈజిప్టు తీరంలో విషాదం.. కొట్టుకొచ్చిన 12 మంది మృతదేహాలు

●ఈజిప్టు వాయువ్య మధ్యధరా తీరంలో విషాదం వెలుగు చూసింది. సిడి బరానీ నగర సమీపంలోని అబు గలీలా బీచ్‌లో 12 మంది అనుమానిత అక్రమ వలసదారుల మృతదేహాలను అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.



కైరో: ఈజిప్టు వాయువ్య మధ్యధరా తీరంలో విషాదం వెలుగు చూసింది. సిడి బరానీ నగర సమీపంలోని అబు గలీలా బీచ్‌లో 12 మంది అనుమానిత అక్రమ వలసదారుల మిగతా 2లో

## యూకే ఆరోగ్య మంత్రి రాజీనామా



●యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్‌పై మంత్రుల తిరుగుబాటు కొనసాగుతోంది.

●ఆయన్ను గద్దె దించే ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి.

లండన్: యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్‌పై మంత్రుల తిరుగుబాటు కొనసాగుతోంది. ఆయన్ను గద్దె దించే ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. ఇప్పటికే పలువురు ఉప మంత్రులు వైదొలిగారు. మిగతా 2లో

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



❉ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు.

❉హన్వాడ మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రంలో కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం తూకం, నాణ్యత పరీక్షలను మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు.

❉ రైతులకు సరిపడా వరి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. హన్వాడ మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రంలో కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సౌకర్యాలు, మిగతా 2లో

## హైదరాబాద్‌కు పోటీగా

# టైర్-2 నగరాలు

★గోదాములకు తరలించేందుకు రవాణా, హామాలీ, గోనె సంచులు అందుబాటులో ఉండాలి

★రోజుకు సగటున 50 వేల మెట్రిక్‌టన్నులు కొనుగోలు చేపట్టాలి

★రైతు పండించిన ప్రతి గింజను అధికారులు తూకం వేయాలి

★హైదరాబాద్‌కు దీటుగా రెండోస్థాయి నగరాలను అభివృద్ధి చేయాలని, అందుకు వీలైనన్ని కేంద్ర ప్రభుత్వం నిధులను రాబట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

★ముఖ్యంగా వరంగల్, ఖమ్మం, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్లపై ఫోకస్ పెట్టింది.

★ఈ మూడు నగరాలకు ప్రత్యేకంగా ఔటర్ రింగ్ రోడ్డును కూడా ప్లాన్ చేయాలని మున్సిపల్ శాఖ అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించిన విషయం తెలిసిందే.

★దీంతోపాటు కార్పొరేషన్‌కు సమీపంలోని మున్సిపాలిటీలతో క్లస్టర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.


**రాష్ట్రంలో 15 రోజుల్లో మొక్కజొన్న కొనుగోలు పూర్తి చేయాలి**

**వరంగల్, ఖమ్మం, కరీంనగర్‌లకు 'ఔటర్' హంగులు!**

**రుణాలు తీసుకునే వెసులుబాటు..**

**క్లాస్-1 నగరాల్లో డ్రింక్ టు ట్యాప్..**

హైదరాబాద్‌కు దీటుగా రెండోస్థాయి నగరాలను అభివృద్ధి చేయాలని, అందుకు వీలైనన్ని కేంద్ర ప్రభుత్వం నిధులను రాబట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ముఖ్యంగా వరంగల్, ఖమ్మం, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్లపై ఫోకస్ పెట్టింది. ఈ మూడు నగరాలకు ప్రత్యేకంగా ఔటర్ రింగ్ రోడ్డును కూడా ప్లాన్ చేయాలని మున్సిపల్ శాఖ అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి మిగతా 2లో



### కేంద్రం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పై

## ప్రజలకు అవగాహన కల్పించాలి



⌘కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, అర్హులందరికీ ఆయా పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని పాలమూరు ఎంపీ, దిశ కమిటీ చైర్‌పర్సన్ డీకే అరుణ అధికారులను ఆదేశించారు.

⌘నారాయణపేట జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) మూడో సమావేశం ఎంపీ డీకే అరుణ అధ్యక్షతన నిర్వహించారు.

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, అర్హులందరికీ ఆయా పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని మిగతా 2లో

## యూఏఈ పర్యటనలో ప్రధాని మోదీ..

# కీలక ఒప్పందాలపై సంతకాలు

**పశ్చిమాసియా సంక్షోభం వేళ యూఏఈలో ప్రధాని మోదీ పర్యటన**

●ఇంధన భద్రత, ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమేద ప్రధాన లక్ష్యం

●ఎల్‌పీజీ, పెట్రోలియం నిల్వలపై కుదిరిన కీలక ఒప్పందాలు

●భారత్‌లో 5 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు యూఏఈ అంగీకారం

●గుజరాత్‌లో షిప్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటుకు మరో కీలక ఎంఓయూ



పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలు, అంతర్జాతీయ ఇంధన సంక్షోభం నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో పర్యటిస్తున్నారు. దేశంలో నాలుగేళ్ల తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిన తరుణంలోనే ఈ పర్యటన జరగడం మిగతా 2లో

### ముస్లిం లీగ్‌కు మద్దతు:

### సెక్యులరిజంపై కేరళం జపీ కీలక వ్యాఖ్యలు



తీవ్రవాద శక్తులకు తావు లేదు..కేరళం కాబోయే ముఖ్యమంత్రి వీడీ సతీశన్ తన మిత్రపక్షమైన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్(ఐయూఎంఎల్)కు మద్దతుగా గళమెత్తారు.

కేరళం కాబోయే ముఖ్యమంత్రి వీడీ సతీశన్ తన మిత్రపక్షమైన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్(ఐయూఎంఎల్)కు మద్దతుగా గళమెత్తారు. బీజేపీ చేస్తున్న విద్వేషపూరిత ప్రచారాలను ఆయన తీవ్రంగా ఖండించారు.కేరళంలో లౌకిక విలువల విషయంలో మిగతా 2లో

## దేశంలో 8.2 కోట్ల ఓట్లు జోడిస్తే..

# 5.90 లక్షల ఓట్లు తొలగించారు.

**అందుకే వాళ్లకు వణుకు పుడుతుంది: టీపీసీసీ చీఫ్**

●కేంద్ర ప్రభుత్వం మరో భారం మోపింది

●కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు దొంగ ఓట్లతో గెలిచారని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు

● అందుకే వాళ్లకు వణుకుపుడుతుందన్నారు.



కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు దొంగ ఓట్లతో గెలిచారని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. అందుకే వాళ్లకు వణుకుపుడుతుందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో మిగతా 2లో

## ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ చాలా గొప్ప నాయకుడు, కానీ!: కవిత ఆసక్తికర వ్యాఖ్య



⌘కేసీఆర్ సీఎం అయ్యాక ప్రజలకు దూరమయ్యారన్న కవిత

⌘పరిపాలన కాలంలో కేసీఆర్ యంత్రంలా పని చేశారని వ్యాఖ్య

⌘అందుకే ఆయనకు ప్రజల భావోద్వేగాలు అర్థం కాలేదన్న కవిత

ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ చాలా గొప్ప వ్యక్తి అని, అందులో ఎవరికీ అనుమానాలు లేవని మిగతా 2లో

## ప్రజలకు ప్రపంచస్థాయి వైద్యం అందించాలనే

# లక్ష్యంతో టిమ్స్ ఏర్పాటు చేశాం

**కసీఆర్ ఉంటే రెండేళ్ల క్రితమే పూర్తయ్యేది: 'టిమ్స్' ప్రారంభంపై కేటీఆర్ ఫైర్**

**పేద ప్రజల ఆరోగ్యం కోసమే టిమ్స్ ఆసుపత్రులు: కేటీఆర్**

**ప్రజా వైద్యంలో విప్లవాత్మక మార్పులు..**

➤హైదరాబాద్ ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్య సదుపాయాలను చేరువ చేయాలనే సంకల్పంతోనే కేసీఆర్ ప్రభుత్వం టిమ్స్ హాస్పిటల్స్‌కు అంకురార్పణ చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.

➤సనత్‌నగర్ 'టిమ్స్' నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన,ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రత్యేకతలు, గత ప్రభుత్వ కృషిని వివరించారు.

➤గతంలో కేవలం గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులపైనే భారం ఉండేదని, కానీ నేడు అంతర్జాతీయ ప్రమాణాలతో టిమ్స్ అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు.

➤హైదరాబాద్‌లో AIIMS స్థాయి వైద్యం అందించాలనేది కేసీఆర్ విజన్ అని ఆయన స్పష్టం చేశారు.

➤మొత్తం 22 ఎకరాల విశాలమైన ప్రాంగణంలో 'టిమ్స్' నిర్మాణం జరిగిందని, దాదాపు రూ.1,200 కోట్ల వ్యయంతో అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దినట్లుగా వెల్లడించారు.

➤300 ఐసీయూ బెడ్లతో సహా వేలాది మందికి చికిత్స అందించే సదుపాయం ఉందని అన్నారు.



కేసీఆర్ ప్రభుత్వం టిమ్స్ హాస్పిటల్స్‌కు అంకురార్పణ చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. సనత్‌నగర్ 'టిమ్స్' నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన, ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రత్యేకతలు, గత ప్రభుత్వ కృషిని వివరించారు. ఈ సందర్భగా హైదరాబాద్ ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్య సదుపాయాలను చేరువ చేయాలనే సంకల్పంతోనే ఆయన మాట్లాడుతూ.. గతంలో కేవలం గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులపైనే మిగతా 2లో

## మోడీ సూచనలు దేశ ఆర్థిక భద్రతకు సంబంధించినవి



❖దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రభుత్వాలే కాకుండా, ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పిలుపునిచ్చారు.

❖దేశభక్తి అంటే కేవలం ప్రాణత్యాగం కాదని, జీవించి దేశానికి సేవ చేయడం కూడా గొప్ప దేశభక్తి అని పేర్కొన్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో మిగతా 2లో

## వరంగల్ పోలీసు డ్రైవర్లకు సైతం 'డ్రంకెన్ డ్రైవ్' తనిఖీలు

## ట్రాఫిక్ నిబంధనలు అందరికీ సమానమే సీపీ సన్ ప్రీత్ సింగ్



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి, మే(లోకల్ గైడ్ న్యూస్):ట్రాఫిక్ నిబంధనలు అందరికీ సమానమేనని చాటుతూ సీపీ ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ వాహన డ్రైవర్లకు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మోటార్ ట్రాన్స్ పోర్ట్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ విభాగాలకు చెందిన డ్రైవర్లను బ్రీత్ అనలైజర్ల ద్వారా పరీక్షించారు. పోలీసులు సైతం నిబంధనలు కచ్చితంగా పాటించాలనే లక్ష్యంతో ఈ తనిఖీలు చేపట్టారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ తప్పకూడదన్నారు.

## ఉర్దూ మీడియం పాఠశాల భవన నిర్మాణానికి

## కోటి రూపాయలు మంజూరు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మే 15. (లోకల్ గైడ్).ప్రభుత్వ మాన్యంచల్క ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాల కు సొంత భవన నిర్మాణం కోసం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోటి రూపాయల ప్రభుత్వ నిధులను మంజూరు చేశారని ఏపీసీ చైర్మన్ కత్తుల రూప వెల్లడించారు.మాన్యంచల్క ప్రాథమిక పాఠశాల లో బడిబాట సమావేశం నిర్వహించారు .పాఠశాల పూర్వ విద్యార్థులు,తల్లిదండ్రుల కమిటీ ఆధ్వర్యంలో మంత్రికి అభినందనలు తెలియచేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల భాగంగా మొదటి రోజు "బడిబాట" కార్యక్రమాన్ని ఇంటింటి ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీసీ చైర్పర్సన్ కత్తుల రూప ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత 66 సంవత్సరాలుగా ఈ పాఠశాల నిర్వహణ జరుగుతున్నప్పటికీ సొంత భవనం లేక అద్దె భవనంలోనే పాఠశాల కొనసాగుతోందని తెలిపారు. కనీస సౌకర్యాలు కూడా లేని ఇరుకైన తరగతి గదుల్లో విద్యార్థులకు బోధన నిర్వహిస్తున్న పరిస్థితిని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గమనించి, పాఠశాల భవన నిర్మాణానికి స్థలం కేటాయించడంతో పాటు కోటి రూపాయల నిధులను మంజూరు చేశారని పేర్కొన్నారు.మొదట దశలో రూ.40 లక్షల తో త్వరలోనే భవన నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని రెండో దశలో మరో రూపాయిలు 60 లక్షలు విడుదల చేసి పనులు పూర్తి చేస్తారని మొత్తం ఎనిమిది గదులు నిర్మిస్తారని తెలిపారుఈ సందర్భంగా మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, పాఠశాల భవనం నిర్మాణం పూర్తయితే ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు ఉర్దూ మీడియం పాఠశాలల పట్ల మంత్రి చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ అభినందనీయమని తెలిపారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆవాస ప్రాంతంలోని బడిఈడు పిల్లలందరినీ గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆమె సూచించారు.మాన్యంచల్క పరిసర ప్రాంతాల్లో ఉర్దూ మాట్లాడే ప్రజలు అధిక సంఖ్యలో ఉన్నందున, వారి పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలోనే చేర్పించేలా ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాన్యంచల్క ప్రాంతంలోని పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాఠశాలలో 100% నమోదుకు ఉపాధ్యాయులకు సంపూర్ణ సహకారం అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యండి షాహీన్ తయ్యబ్, ఉపాధ్యాయులు ఫాతిమా జహీరా, సమీనా బేగం, సమీనా పర్వీన్, నాజియా నూరిన్, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఫర్హానా, షాహెదా, ఆసిఫా, షాజియా, నర్సింగ్‌బీ, నూరి తదితరులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బెజ్జంకిలో ఘనంగా రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి మిఠాయిల పంపిణీ బాణాసంచాతో సంబరాలు



బెజ్జంకి (లోకల్ గైడ్)మే 15:తెలంగాణ ఉద్యమకారుడు, ధూమ్ ధామ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలను బెజ్జంకి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టడంతో పాటు బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. యువకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రసమయి బాలకిషన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.రసమయి బాలకిషన్ తెలంగాణ ఉద్యమ సమయంలో చేసిన సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు. ప్రజల పక్షాన ఎల్లప్పుడూ నిలబడే నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. "తొలిపొద్దు" వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో నిత్యం మమేకమై పనిచేస్తున్నారని పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు ఇంకా సేవలు అందించాలని, లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యుత్తు కార్మికుల సమస్యల పరిష్కారానికి

## రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మే 15.( లోకల్ గైడ్).విద్యుత్తు కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ పట్టణం సబ్ స్టేషన్‌లో ఐ ఎన్ టి యు సి 327 జెండా ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ "విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కార్మిక పక్షపాతే" అని పేర్కొన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం "కార్మికుల పని గంటలను 8 గంటల నుంచి 12 గంటలకు పెంచే విధానాలు తీసుకొస్తోంది. గత 12 సంవత్సరాలుగా రాజ్యాంగ విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు నూనె వాడొద్దు, బంగారం కొనొద్దని చెప్పడం విచారకరం" అన్నారు.''కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదు



కానీ అప్పుల పాలు చేశారు. మన ప్రజా ప్రభుత్వం సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది" అని తెలిపారు. "ప్రస్తుతం మన ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది" అని వివరించారు. "నకిరేకల్ నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నాం.సాగునీటి పారుదల,విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తున్నాం" అని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నాయకులు, విద్యుత్ శాఖ ఉద్యోగులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జనగణన--

## 2027లో ప్రతి కుటుంబం బాధ్యతాయుతంగా పాల్గొనాలి

### కుటుంబ వివరాల పేరుతో సైబర్ నేరగాళ్ల మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

### జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మే 15. (లోకల్ గైడ్).భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జనగణన--2027 కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ కుటుంబ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రజలకు పిలుపునిచ్చారు.జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలకు కీలక ఆధారమని, భవిష్యత్ సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు వంటి అంశాల ప్రణాళిక రూపకల్పనలో జనగణన గణాంకాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన సమగ్ర సమాచారం జనగణన ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్వయంగా జనగణన స్వీయ గణన ప్రక్రియలో పాల్గొని కుటుంబ వివరాలను నమోదు చేసుకున్నారు.ప్రజలు కూడా ఎన్యూమరేటర్లకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. ప్రభుత్వ అధికారులుగా గుర్తింపు కార్డులతో వచ్చే ఎన్యూమరేటర్లకు సరైన సమాచారాన్ని అందించి జనగణన విజయవంతానికి తోడ్పడాలని కోరారు. ప్రజలు అందించే వ్యక్తిగత సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని, ఆ వివరాలను ఇతర ప్రయోజనాల కోసం వినియోగించడం జరగదని స్పష్టం చేశారు. ఎటువంటి సందేహాలు లేకుండా నిజమైన సమాచారాన్ని నమోదు చేయాలని కోరారు. తప్పుడు సమాచారం ఇవ్వడం వల్ల ప్రభుత్వ ప్రణాళికల అమలుపై ప్రభావం పడే అవకాశం ఉంటుందని తెలిపారు.జనగణన పేరుతో మోసాలకు పాల్పడే సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఇంటి వద్దకు వచ్చే అధికారిక ఎన్యూమరేటర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆధార్ నంబర్, బ్యాంక్ ఖాతా వివరాలు, ఏటీఎం వివరాలు, ఓటీపీలు లేదా పాస్‌వర్డ్‌లు అడగరని తెలిపారు. అలాంటి వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని స్పష్టం చేశారు.ప్రజలు తమ ఇంటికి సంబంధించిన వసతులు, కుటుంబ సభ్యుల సంఖ్య, విద్య, ఉపాధి, తాగునీటి సదుపాయం, గృహ పరిస్థితులు వంటి సాధారణ సమాచారాన్ని మాత్రమే వెల్లడించాలని సూచించారు.జనగణన పేరుతో ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులు పంపుతూ వ్యక్తిగత సమాచారం లేదా బ్యాంక్ వివరాలు అడిగే మోసగాళ్లను నమ్మవద్దని హెచ్చరించారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా మోసపూరిత కాల్స్ ఎదురైతే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు సమాచారం ఇవ్వాలని సూచించారు.జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని, సరైన సమాచారం అందించడం ద్వారా సమగ్ర గణాంకాలు సిద్ధమై దేశ అభివృద్ధికి దోహదపడుతాయని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రతి కుటుంబం బాధ్యతాయుతంగా సహకరించి జనగణన--2027ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎన్యూమరేటర్లు ఏం.డి ఉస్మాన్, మారోజు మల్లిక్, తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను

## వెంటనే ఉపసంహరించుకోవాలి.

## సిఐటియు నల్లగొండ జిల్లా కార్యదర్శి యం డి సలీం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మే 15. (లోకల్ గైడ్).పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రజలపై భారం పడకుండా చూడాలని సిఐటియు జిల్లా కార్యదర్శి యం.డి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం నలగొండ జిల్లా కేంద్రంలో పెట్రోల్ డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచడానికి వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఆటోని తాడుతో లాగుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఈ ధరలు పెరగడం ద్వారా సామాన్య ప్రజలపై భారం పెరిగే అవకాశం ఉందని అన్నారు. గతంలో కేంద్ర మంత్రులు మాట్లాడుతూ మా ప్రభుత్వంలో ఎటువంటి భారాన్ని ప్రజలపై వేయమని ధరలు పెంచబోమని మాటలు చెప్పి పది రోజులు కాకుండానే వెంటనే గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను అమాంతం పెంచుతూ ప్రజల నడ్డి వీరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవస్థ ఉన్నదని అన్నారు. డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలు పెరగడం ద్వారా నిత్యవసర వస్తువుల ధరలను సామాన్యునికి అందరికి ధరలు పెరిగే అవకాశం ఉందని వెంటనే ధరలు తగ్గించి పేద ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బాణాల పరిపూర్ణ చారి, భీమగాని గణేష్, పోలే సత్యనారాయణ, అద్దంకి నరసింహ, బొల్లు రవీందర్ బొట్టు శివ ,పిన్నపరెడ్డి మధుసూదన్ రెడ్డి, శ్రీశైలం, శంకర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఐస్ తయారీ యూనిట్లపై ఆకస్మిక తనిఖీలు

### నిబంధనలు పాటించని నిర్వాహకులకు ఆహార భద్రత అధికారుల హెచ్చరిక.






నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . మే 15. (లోకల్ గైడ్).నల్లగొండ జిల్లాలో వేసవి కాలంలో ఐస్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, జిల్లా ఆహార భద్రత అధికారి ఎన్. శివ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని ఐస్ తయారీ యూనిట్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్లలో పరిశుభ్రత, శానిటరీ పరిస్థితులు, ఆహార భద్రత ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించారు. తనిఖీల్లో పలు యూనిట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ చట్టం--2006 ప్రకారం అవసరమైన ఆహార లైసెన్స్ లేకుండానే కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఐస్‌ను నేరుగా ఆహార పదార్థంగా ఉపయోగించకపోయినా, చేపలు, పండ్లు, మాంసం వంటి ఆహార పదార్థాలతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధం ఉండేందున ఆహార భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధి...

## మే 19న యాదవ సంఘం భవనంలో

## మారోజు వీరన్న28వ వర్ధంతి సందర్భంగా

## జన గణనలో కుల గణన సదస్సు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మే 15. (లోకల్ గైడ్).కుల వర్గ పోరాట సిద్ధాంతకర్త సామాజిక విప్లవకారుడు కామ్రేడ్ మారోజు వీరన్న 28వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం క్లాక్ టవర్ సెంటర్లో అమరవీరుల స్థూపం దగ్గర కరపత్రం ఆవిష్కరించారు . ఈ కారక్రమంలో కే పర్వతాలు బీసీపీ రాష్ట్ర కార్యదర్శి మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు జి. మోహన్. గురువయ్య జిల్లాఅధ్యక్షుడు అక్కనపెల్లి వీరస్వామి ప్రొఫెసర్ మధు గూడూరు జానకిరామ్ రెడ్డి పందుల సైదులు ఇందుర్తి సాగర్ చారి తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి. దండెంపల్లి సరోజ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . మే 15 .(లోకల్ గైడ్).జాతీయ ఉపాధి హామీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం అఖిలభారత కమిటీ పిలుపుమేరకు నల్లగొండ మండలం జి చెన్నారం, దండెంపల్లి, అన్నెపర్తి తదితర గ్రామాలలో ఉపాధి హామీ పనులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో కూలీల పొట్ట కొట్టే వి బి జి రాంజీ బిల్లుని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ బిల్లును వెంటనే రద్దుచేసి మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. పని దినాలను సంవత్సరానికి 200 రోజులు పెంచాలని, రోజు 800 కూలి ఇవ్వాలని, కూలీలకు 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, వ్యవసాయ కార్మికులకు సమగ్ర వేతన చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ కార్మిక సంఘం నల్గొండ మండల అధ్యక్షులు కట్ట అంజయ్య కార్యదర్శి గోలి నరసింహ, అన్నేపర్తి దండంపల్లి జి చెన్నారం వేరువేరుగా గ్రామాల్లో జరిగిన నిరసన కార్యక్రమాల్లో శ్రీరామ్ రెడ్డి మేడి గట్టయ్య మేకల జ్యోతి నాగలక్ష్మి ఉప్పునూతల సున్నిత నారమ్మ అండాలు భారతమ్మ మల్లెపాక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో ప్రశ్నిస్తే కేసులా.?

## కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతల ఆగ్రహం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మే 15:కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీల అమలుపై సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎడ్ల సోమిరెడ్డి సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలు, ప్రభుత్వ వైఫల్యాలు, ప్రతిపక్ష నాయకులపై జరుగుతున్న దాడుల గురించి ప్రశ్నిస్తే ఆయనపై కేసులు నమోదు చేసి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించే స్వరాలను అణిచివేసి భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తున్న కాంగ్రెస్ నాయకుల వైఖరిని ఖండిస్తున్నామని తెలిపారు.ప్రజా సమస్యలపై ప్రతిపక్షంగా నిరంతరం పోరాటం కొనసాగిస్తామని, బెదిరింపులకు భయపడబోమని స్పష్టం చేశారు. ఎడ్ల సోమిరెడ్డి గురించి ఎవరైనా అసభ్యంగా లేదా అవమానకరంగా మాట్లాడితే సహించబోమని రాంపూర్ మాజీ సర్పంచ్ అనగోని పరశు రాములు గౌడ్ మరియు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు హెచ్చరించారు.ప్రజల తరఫున ప్రశ్నించడం తమ హక్కు అని, ప్రభుత్వం విమర్శలను స్వీకరించి హామీల అమలుపై దృష్టి పెట్టాలని సూచించారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియ వేగవంతం చేయాలి

-సొసైటీలన్నీ సమిష్టిగా సహకరించాలి : ఐఅండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ముకుంద రెడ్డి

-అర్హులైన జర్నలిస్టులకే ప్రాధాన్యం

-హౌసింగ్ సొసైటీల పూర్తి వివరాలతో నివేదిక సిద్ధం చేయాలి..మీడియా అకాడమీ ఛైర్మెన్ కె.శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్, మే 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రారంభమైన జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద రెడ్డి పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని మీడియా అకాడమీలో నిర్వహించిన జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీల సమావేశంలో ఆయన మాట్లాడారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపుతోందని ఆయన తెలిపారు. ఈ ప్రక్రియలో అన్ని జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలు సమిష్టిగా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ ఛైర్మెన్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..మే 21న జరగనున్న కేబినెట్ సమావేశానికి ముందు హైదరాబాద్‌లో ఉన్న అన్ని జర్నలిస్టు హౌసింగ్ సొసైటీల పూర్తి వివరాలు, సభ్యుల సంఖ్యతో కూడిన సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని సూచించారు. అర్హులైన జర్నలిస్టులను మాత్రమే జాబితాలో చేర్చాలని సొసైటీ ప్రతినిధులను కోరారు. గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్ ల హౌసింగ్ సొసైటీ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ఆ సొసైటీని కూడా జేఏసీలో చేర్చినట్లు తెలిపారు. అదేవిధంగా మహాత్మా గాంధీ జర్నలిస్ట్ శ్రీఖ సొసైటీకి కూడా చోటు కల్పించారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్ శ్రీం సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్‌లు తమ సొసైటీ సభ్యుల జాబితాను అధికారులకు సమర్పించారు. ఈ సమావేశంలో ఐ అండ్ పీఆర్ జాయింట్ డైరెక్టర్ డీఎస్ జగన్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీతో పాటు వివిధ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసి పోక్సో కేసు అంశంపై వివరించిన

## మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి నరేందర్ యాదవ్

### బాధితురాలికి న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగుతుంది..పోరాట కమిటీ



హైదరాబాద్, మే 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరత్‌ను తక్షణమే అరెస్ట్ చేసి బాధితురాలికి న్యాయం చేయాలనే డిమాండ్‌తో చేపట్టిన మెట్రో ట్రైన్ ప్రచారం వివరాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి రామారావు కు యువ నాయకులు వివరించారు. ఈ సందర్భంగా తమ పోరాటానికి ఆయన అభినందనలు తెలియజేయడం మరింత ఉత్సాహాన్ని, బలాన్ని ఇచ్చిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ నేలపై నేరాలు చేసి డబ్బు, అధికారం, ఢిల్లీ అండతో తప్పించుకోవచ్చని ఎవరైనా భావిస్తే అది పెద్ద భ్రమేనని హెచ్చరించారు. "ఇది బీహార్ కాదు..ఇది యూపీ కాదు..ఇది కేసీఆర్ నిర్మించిన తెలంగాణ. ఇక్కడ ప్రజల గళం వినిపిస్తే అధికార కుర్చీలు కూడా కంపించాలి అని స్పష్టం చేశారు. బాధితురాలి కన్నీళ్లపై రాజకీయాలు చేసే వారికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొంటూ, ప్రజాగ్రహం ఒక్కసారి రగిలితే ఎంత పెద్ద నాయకుడి కుమారుడైనా చట్టం ముందు తలవంచాల్సిందేనన్నారు. బాధితురాలికి పూర్తి న్యాయం జరిగే వరకు తమ ఉద్యమం ఆగదని, ప్రజల హక్కులు, తెలంగాణ ఆత్మగౌరవ పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. అలాగే, రామ్ అన్న నాయకత్వం మాకు పోరాట స్ఫూర్తిని ఇచ్చింది. అన్యాయం ఎదుట మౌనం ద్రోహమని ఆయన నేర్పించారు అని పేర్కొన్నారు.

# ఎండ తీవ్రత నుండి వ్యక్తిగత జాగ్రత్తలు

## -పానీయాల వినియోగంపై వైద్యుల సూచనలు

## -రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



సైబరాబాద్, మే 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రాష్ట్రవ్యాప్తంగా రోజురోజుకూ ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా రైతులు, కూలీలు వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ, నీరసం, అలసట వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వేసవి కాలంలో కేవలం నీరు మాత్రమే తాగడం సరిపోదని, శరీరానికి అవసరమైన లవణాలు, ఖనిజాలు సమతుల్యంగా ఉండేందుకు మజ్జిగ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, లేదా ఓఆర్ఎస్ కలిపిన నీటిని తరచుగా తీసుకోవాలని సూచించారు. ఇవి శరీరంలో ఎలక్ట్రోలైట్స్ సమతుల్యతను కాపాడటంతో పాటు ఎండ వల్ల కలిగే నీరసం, బలహీనత తగ్గించడంలో సహాయపడతాయని పేర్కొన్నారు. మధ్యాహ్నం 12.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు వెళ్లకుండా ఉండాలని, బయటకు వెళ్లాల్సి వస్తే తలపై టోపీ, గమ్ఛా లేదా గొడుగు ఉపయోగించాలని సూచించారు. పలుచని రంగుల దుస్తులు ధరించడం మంచిదని తెలిపారు. రైతులు పొలాలలో పని చేసే సమయంలో తరచుగా నీరు తాగుతూ, నీడ ఉన్న ప్రదేశాలలో కొంతసేపు విశ్రాంతి తీసుకోవాలని అధికారులు సూచించారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఎండ ప్రభావానికి త్వరగా గురయ్యే అవకాశముండటంతో వారికి ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. ఎండ కారణంగా తలనొప్పి, వాంతులు, అధిక దాహం, చెమటలు ఆగిపోవడం, శరీరం వేడెక్కడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప వైద్య కేంద్రాన్ని సంప్రదించాలని వైద్యులు సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటిస్తే వేసవి తీవ్రత నుండి రక్షణ పొందవచ్చని అధికారులు తెలిపారు.

# కార్మిక,కర్షక,శ్రమజీవులు,పారిశుధ్య కార్మికుల (మున్సిపాల్ వర్కర్స్)కి అండగా పల్లా కిరణ్.



ఖమ్మం :లోకల్ గైడ్ : స్వర్గీయ కీ.శే. పల్లా జాన్ రాములు, మనవడు, పల్లా కిరణ్ కుమార్, కుమారుడు, పల్లా రన్వీర్ జాన్ రాములు పుట్టినరోజు సందర్భంగా పారిశుధ్య కార్మికుల (మున్సిపల్ వర్కర్స్)కు శాలువాలతో సన్మానం మరియు ఆడవారికి చీరలు, మగవారికి షర్టు, ప్యాంట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరంలోని వివిధ డివిజన్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు 70 మందికి పైగా పాల్గొన్నారు.వీరందరికీ శాలువాలు కప్పి, బట్టలు పంపిణీ చేసి, వారి మధ్యనే బర్త్ డే కేక్ కట్ చేసి, పల్లా కిరణ్ కుమారుడు పల్లా రన్వీర్ జాన్ రాములు పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ తన కుమారుడు పుట్టినరోజును హంగు, ఆర్భాటాలతో జరుపుకోవడం ఇష్టం లేక, నిత్యం ప్రజల కోసం ఎండనక, వాననక చెత్త కుప్పల్లో, మురికి కాలువల్లో, రోడ్లపై పనిచేస్తూ నిత్యం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికులకు చిరు సత్కారం చేసి, చిరు కానుక ఇచ్చి, వారి మధ్యలో ఈ పుట్టినరోజును జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేశామని తెలియజేశారు.గత 20 సంవత్సరాలుగా వివిధ వర్గాల ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు ఉదాహరణకు సంవత్సరానికి 2 రెండు సార్లు ఉచిత మోగా వైద్య శిబిరం నిర్వహించుట, కరోనా సమయంలో 3000 మందికి మామిడికాయ పచ్చడి పంపిణీ, ప్రైవేటు టీచర్స్ మరియు పేదలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ, వరదల సమయంలో నిత్యం అందుబాటులో ఉంటూ వరద బాధితులకు ఆహారం, నీరు, నిత్యవసర సరుకులు మరియు బట్టలు పంపిణి ఇలా అన్ని వర్గాల ప్రజలకు అనేక సందర్భాల్లో అన్న దానాలు, నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు ప్రాథమిక మరియు ఉన్నత విద్య కొరకు ఆర్థిక సహాయం. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు, అనాథ బాలబాలికలకు మరియు యువతకు నిత్యం అనేక విధాలుగా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తు అండగా ఉండడం సంతోషంగా ఉన్నదని వ్యక్తం చేశారు.

# తెలంగాణ పోలీసు అకాడమీ- గీతం కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ మధ్య ఎంవోయూ

-పోలీసు శిక్షణ, ప్రజా విధానం, సైబర్ భద్రత రంగాలలో సంయుక్త కార్యక్రమాలు



పఠాన్ చేరు, మే 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కె.ఎస్.పి.పి) శుక్రవారం రాజా బహద్దూర్ వెంకట్ రామిరెడ్డి (ఆర్బీవీఆర్ఆర్) తెలంగాణ పోలీసు అకాడమీతో అవగాహనా ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. విద్యా సంస్థలు, చట్ట అమలు సంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేసే దిశగా ఈ ఒప్పందం కీలక ముందడుగుగా నిలిచింది. ఎంవోయూ పత్రాలను తెలంగాణ పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్, గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి. గుణశేఖరన్ పరస్పరం మార్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విధాన పరిశోధన, పరిపాలన అధ్యయనాలు, నాయకత్వ అభివృద్ధి, సామర్థ్య నిర్మాణంలో విద్యా సంస్థలు-పోలీసు శిక్షణా సంస్థల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ ఒప్పందం ద్వారా ప్రజా విధానం, పరిపాలన, నాయకత్వం, చట్ట అమలు పద్ధతులు, సైబర్ చట్టం, సైబర్ భద్రత, మానవ హక్కులు, రాజ్యాంగ చట్టం వంటి కీలక రంగాలశ్రీశీ జ్ఞాన మార్పిడి, శిక్షణా కార్యక్రమాలు, కార్యశాలలు, చర్చాగోష్ఠులు నిర్వహించనున్నారు. పోలీసు అధికారులు, సిబ్బందికి కె.ఎస్.పి.పి అధ్యాపకులు శిక్షణ అందించనుండగా, అధ్యాపకు లు, నిపుణులు, వనరుల వ్యక్తుల పరస్పర మార్పిడికి కూడా ఈ ఒప్పందం దోహదం చేయనుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ (ఇన్-సర్వీస్) జి.కవిత స్వాగతోపన్యాసం చేశారు. డిప్యూటీ డైరెక్టర్ (ఓడీ) పి.శ్రీరామమూర్తి వందన సమర్పణ చేశారు. కె.ఎస్.పి.పి తరఫున జనరల్ మేనేజర్ (ప్రోగ్రామ్స్) శివాంగి శర్మ, ప్రోగ్రామ్స్ మేనేజర్ (ఎంపీపీ) శివాంగి పాండే, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే సత్తుపల్లి నంబర్ 1




హైదరాబాద్ / సత్తుపల్లి:లోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇళ్లు' పథకం అమలులో సత్తుపల్లి నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని (స్టేట్ ర్యాంక్ 1) కైవసం చేసుకుంది. హైదరాబాద్‌లోని గృహ నిర్మాణ శాఖ ప్రధాన కార్యాలయంలో మంత్రులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గ శ్రీ వాకిటి శ్రీహరి సమక్షంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు.సత్తుపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్న స్థానిక శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కృషితో ఈ అరుదైన గౌరవం దక్కింది.సత్తుపల్లి నియోజకవర్గ ప్రగతి గణాంకాలు:మంజూరైన ఇళ్లు: 3,433 (98% మంజూరు పూర్తి)ప్రారంభమైన పనులు (గ్రౌండెడ్ ): 3,267 (93.3%)పూర్తయిన ఇళ్లు: 1,503వెచ్చించిన నిధులు: ?99.93 కోట్లు2 బిహెచ్కె హౌసింగ్: నియోజకవర్గంలో చేపట్టిన 1,229 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఇప్పటికే 1,160 ఇళ్లు పూర్తి కాగా, 95.72% గృహ ప్రవేశాలు కూడా జరిగాయి.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సమన్వయంతో నియోజకవర్గంలో హౌసింగ్ పనులు శరవేగంగా సాగుతున్నాయని, రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాలకు సత్తుపల్లి ఆదర్శంగా నిలిచిందని ప్రశంసించారు.నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తూ, పేదలకు సొంత ఇంటి కల నెరవేరుస్తున్నందుకు ఎమ్మెల్యే గారికి నియోజకవర్గ ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.




# శేరిలింగంపల్లి జోన్‌లో జనగణన పనులపై సమీక్ష సమావేశం

నిర్ణీత గడువులోగా జనగణన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు



శేరిలింగంపల్లి, మే 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ గురువారం జోనల్ కాన్ఫరెన్స్ హాల్‌లో జనగణన కార్యకలాపాలపై అన్ని వార్డుల నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల వారీగా జనగణన ఎన్యుమరేషన్ పురోగతిని క్షుణ్ణంగా సమీక్షించిన ఆయన, ఖచ్చితమైన సమాచార సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. ప్రజల్లో జనగణనపై సమర్థవంతమైన అవగాహన కల్పిస్తూ, జోన్ వ్యాప్తంగా నిర్ణీత గడువులోగా జనగణన ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి ఇంటి వివరాలను ఎటువంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని, జనగణన ప్రాముఖ్యతపై ప్రజలకు విస్తృత ప్రచారం నిర్వహించాలని జోనల్ కమిషనర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వార్డు నోడల్ అధికారులు తక్షణమే పరిష్కరించి, జనగణన పనులను వేగవంతం చేయాలని కోరారు. జనగణన దేశాభివృద్ధికి, ప్రభుత్వ పథకాల సమర్థ రూపకల్పనకు కీలకమని పేర్కొన్న ఆయన, ప్రజలందరూ అధికారులకు సహకరించి జనగణన విజయవంతానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

# బొప్పాపూర్ మత్స్య సహకార సంఘం చైర్మన్‌గా పర్స శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక



దుబ్బాక (లోకల్ గైడ్) మే 15:బొప్పాపూర్ గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి. సంఘం చైర్మన్‌గా పర్స శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా పర్స ఎల్లం, కార్యదర్శిగా పర్స శంకర్ ఎన్నిక కాగా, డైరెక్టర్లుగా అరిగే కృష్ణ, దమ్మల శేఖర్, అరిగే యాదగిరి, పర్స నాగభూషణం, ఎల్లమ్మల బాలయ్య, ఉస్కే కిషన్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ పర్స శ్రీనివాస్‌తో పాటు పాలకవర్గ సభ్యులను బొప్పాపూర్ సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమం కోసం కృషి చేసి సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు.గ్రామ ప్రజలు, మత్స్యకారులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు..



లోకల్ గైడ్ ' ఖమ్మంబీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గా విచ్చేసిన పార్టీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ తక్కిళ్లపల్లి రవీందర్ రావు గారిని మర్యాద పూర్వకంగా సన్మానించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు..

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీంలో విద్యార్థుల ఎంపికకు లక్కీడ్రా నిర్వహణ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మే 15:సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం ప్రక్రియలో చేరే విద్యార్థుల ఎంపిక కోసం లక్కీ డ్రా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి నేతృత్వంలో నిర్వహించారు.జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్టీ విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లలో 3వ తరగతిలో మొత్తం 5 సీట్లు ఉండగా, 3 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారని అధికారులు తెలిపారు. వారికి నేరుగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించి అడ్మిషన్లు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.అలాగే 5వ తరగతిలో మొత్తం 3 సీట్లు ఉండగా 5 మంది దరఖాస్తు చేసుకోవడంతో లక్కీ డ్రా ద్వారా ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేశారు. ఇందులో ఒక బాలిక, ఇద్దరు బాలురు ఎంపిక కాగా, మరో విద్యార్థిని రిజర్వ్ జాబితాలో ఉంచారు.ఎంపికైన ఎస్టీ విద్యార్థులకు సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి గ్రామంలోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో ఆయా తరగతుల్లో ప్రవేశం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆల్ ది బెస్ట్ తెలిపారు.కార్యక్రమంలో ఏఓ రాజ్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవ్ సహకార సంస్థ అభివృద్ధికి కృషి చేస్తాం..మంత్రి పొన్నం ప్రభాకర్

-బీసీ సంక్షేమ పథకాల అమలుపై మంత్రి, ఎంపీతో చర్చించిన చైర్మన్ ఎం.రఘునాథ్ యాదవ్



హైదరాబాద్, మే 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ యాదవ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా కొత్త బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా చైర్మన్ ఎం. రఘునాథ్ యాదవ్ నేడు రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రిని, అలాగే భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి ఆశీస్సులు పొందారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీ సంక్షేమ పథకాల అమలు, యాదవ్ సహకార సంస్థ బలోపేతం, పశుసంవర్ధక రంగ అభివృద్ధి, యాదవ్ సమాజ ఆర్థిక పురోగతి వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు రఘునాథ్ యాదవ్ తెలిపారు. ప్రభుత్వం బీసీ వర్గాల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, యాదవ్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ ద్వారా మరింత మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. అలాగే యాదవ్ సమాజ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను గ్రామ స్థాయి వరకు సమర్థవంతంగా అమలు చేయడానికి తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. కార్పొరేషన్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు, పాడి పరిశ్రమ అభివృద్ధి, స్వయం ఉపాధి పథకాలు మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి రఘునాథ్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేసి, కొత్త బాధ్యతలలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. యాదవ్ సమాజ అభ్యున్నతికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.

# ప్రభుత్వం పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుంది -ఇంచార్జి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. రాజనిర్మల.



మహేశ్వరం, ( లోకల్ గైడ్ ): ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ఎం పీపీఎస్ ఇంద్రానగర్ పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు రాజనిర్మల అన్నారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా -- తెలంగాణ ప్రభుత్వం 2026-27 ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండల పరిధిలోని ఎంపీపీఎస్ ఇంద్రానగర్ పాఠశాలలో "విద్యా వారోత్సవాల్లో "ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్యా సదుపాయాలు, విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ కార్యక్రమాలపై తల్లిదండ్రులకు వివరించడం జరిగిందన్నారు. అలాగే ప్రతి బాలబాలికలు ప్రభుత్వ పాఠశాలలో చేరి నాణ్యమైన విద్యను అభ్యసించాలని ఇంటి ఇంటికి కరపత్రాలతో అవగాహన కల్పించారు. విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ వేదికలని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బి. రాజనిర్మల, ఉపాధ్యాయురాలు వనిత పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ సొసైటీ అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నా ఆన్లైన్ ప్రక్రియ చేపట్టడంపై ఆదివాసి సంఘాల ఆగ్రహం



చర్ల : లోకల్ గైడ్ : చర్ల మండల కేంద్రంలో శుక్రవారం శ్రీ కొమరం భీమ్ ఆదివాసి మహిళా ఇసుక సొసైటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ, ఆదివాసి సేన రాష్ట్ర నాయకులు ఎలకం రామకృష్ణలు మాట్లాడుతూ సుబ్బంపేట పంచాయతీ పరిధిలోని బీఎస్ రామయ్య నగర్ శ్రీ కొమరం భీమ్ ఆదివాసి మహిళా ఇసుక సొసైటీలో గతంలో అనేక అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఈ అక్రమాలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఉన్నతాధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. డీసీఓ కార్యాలయం నుంచి విచారణకు వచ్చిన అధికారులు ఇప్పటివరకు తమ నివేదికను వెల్లడించలేదని తెలిపారు. ప్రస్తుత కమిటీని రద్దు చేయాలని కలెక్టర్‌కు, ఐటీడీఏ పీవోకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. మ్యాక్స్ సొసైటీ పేరుతో గిరిజనేతర బ్రోకర్లు, రైజింగ్ కాంట్రాక్టర్లు ఇసుక వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ తమకు అనుకూల వర్గాలకు మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. సభ్యత్వం గల అసలు సభ్యులకు సమాచారం ఇవ్వకుండా వ్యవహరిస్తూ గ్రామాల్లో గొడవలకు కారణమవుతున్నారని మండిపడ్డారు. ప్రశాంతంగా ఉన్న ఆదివాసి పల్లెల్లో ఇసుక వ్యవహారాల పేరుతో గిరిజనేతరులు చొరబడి గ్రామాలను వర్గాలుగా విడదీస్తూ ఉద్రిక్తతలు సృష్టిస్తున్నారని తెలిపారు. హైకోర్టులో కేసు నెంబర్ 2713/2026 పెండింగ్‌లో ఉన్నప్పటికీ శ్రీ కొమరం భీమ్ ఆదివాసి మహిళా ఇసుక సొసైటీకి టీజీఎండీసీ పీవో ఆన్లైన్ ప్రక్రియ చేపట్టడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. గతంలో టీజీఎండీసీ పీవోకు, మైనింగ్ ఏడీకి సభ్యులు ఫిర్యాదులు చేసినప్పటికీ వాటిని పట్టించుకోకుండా గిరిజనేతర బ్రోకర్లకు అధికారులు మద్దతు ఇస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎలకం ఆదినారాయణ, సోడి సురేష్, పోడియం జ్యోతి, రేగా తులసమ్మ, పూణెం వరప్రసాద్, వుయిక సంగీత, రేగా పార్వతి, సోడి దేవి, పోడియం వీరమ్మ, సబ్కా దేవి, ఎలకం ఈశ్వరి, పోడియం సరస్వతి, రేగా ఆంధ్రయ్య, ఎలగల త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్రికెట్ క్యాంపును ప్రారంబించిన అదనపు ఎస్పీ




నారాయణపేట మే 15 లోకల్ గైడ్ :నారాయణపేట మినీ స్టేడియంలో క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా అదనపు ఎస్పీ రియాజ్ ఉల్ హక్ ఉమ్మడి జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్ , ఉపాధ్యక్షుడు సురేష్,జి.ఆర్.రెడ్డితో కలిసి ప్రారంబించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ శిక్షణతో రాటుదేలి జిల్లా రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించవచ్చునని అన్నారు.బాగా శిక్షణ పొంది రాణించాలని ఈ ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంఛార్జి రమణ,కోచ్ లు అజయ్,కృష్ణ,అమరేశ్, చిన్నారెడ్డి,ప్రవీణ్, రవికుమార్,శ్రీనివాసులు ,క్రీడాకారులు పాల్గొన్నారు.

# నేడు క్యాంపస్ ఇంటర్వ్యూ -- ప్రత్యేక నియామక డ్రైవ్

నారాయణపేట,మే 15 :లోకల్ గైడ్ :నారాయణపేటలోని శ్రీ చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో పుస్కల్ అగ్రోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సహకారంతో ఈ నెల 16అన ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు కళాశాల ప్రాంగణంలో క్యాంపస్ ఇంటర్వ్యూ, ప్రత్యేక నియామక డ్రైవ్ నిర్వహించబడుతుందనీ ప్రిన్సిపాల్ డా.మెర్సీ వసంత తెలిపారు..ఈ నియామక కార్యక్రమం ద్వారా విద్యా ర్థులు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించ డం లక్ష్యంగా పెట్టుకున్నా రన్నారు. ఇందులో మొత్తం 60 ఉద్యోగ ఖాళీలు అందు బాటులో ఉన్నాయనీ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు సేల్స్ , మార్కె టింగ్ విభాగంలో పని చేయా ల్సి ఉంటుందని తెలిపారు.ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసిన వారు లేదా మార్కెటింగ్ రంగంలో అనుభవం ఉన్న వారు ఇంటర్వ్యూకు హాజరు కావడానికి అర్హులనీ తెలిపారు. ఉద్యోగ ప్రాంతా లు మక్తల్, ఐజ , జహీరా బాద్ ,ప్రగ్నాపూర్ ప్రాంతాల్లో ఉంటాయనీ అన్నారు.ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.15,000వేతనంతో పాటు టి ఏ ,డి ఏ తో పాటు పనితీరు ఆధారిత ఆకర్ష ణీయమైన ఇన్సెంటివ్‌లు అందజేయబడతాయనీ వివరించారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ అప్‌డేటెడ్ రెజ్యూమ్‌తో నేరుగా కళాశా లకు వచ్చి ఇంటర్వ్యూకు హాజరు కావాలని ప్లేస్‌మెంట్ సెల్ కోరింది.విద్యార్థులు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా. మెర్సీ వసంత కోరారు

# జిల్లా ఎస్పీని మర్యాదపూర్వ కంగా కలిసిన నూతన ఆర్డీవో



నారాయణపేట మే 15లోకల్ గైడ్ ::నారాయణపేట ఆర్డీఓ గా నూతనంగా నియమితులైన ఆర్డీవో ఎల్. రమేష్ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ను శుక్రవారం ఎస్పీ కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఎస్పీ కి పూల మొక్కను అందజేశారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవోకు జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, జిల్లా అభివృద్ధి , ప్రజలకు మెరుగైన సేవలందించడంలో పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

## రాష్ట్ర సమాచార కమిషన్ చీఫ్ కమిషనర్ కు ఘన స్వాగతం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), మే 15 : సమాచార హక్కు చట్టం - 2005 పై పీఐఓలకు, ఏపీఐఓలకు, అన్ని శాఖల అధికారులకు అవగాహన కల్పించేందుకు శుక్రవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన సదస్సుకు హాజరైన రాష్ట్ర సమాచార కమిషన్ చీఫ్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డికి, కమిషనర్లు దేశాల భూపాల్, పీ.వీ.శ్రీనివాస్ రావులకు జిల్లా అధికారులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ్ రెడ్డి నేతృత్వంలో ఆ సంఘం నాయకులైన కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, సతీష్, ప్రభు తదితరులు పూల మొక్కలు అందించారు.

## రక్తదానంలో నాగర్ కర్నూలు యువత ఆదర్శం

15 యూనిట్ల రక్తం యువత అందజేత

రక్తదానం మరొకరికి ప్రాణదానం..



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో గల బ్లడ్ బ్యాంక్ కు శుక్రవారం నాడు నర్సింగ్ అధికారి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు యువత 15 యూనిట్ల రక్తాన్ని అందించి ఆదర్శంగా నిలిచినట్లు ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ టి. ఉషారాణి తెలిపారు. ప్రస్తుతం వేసవికాలం ఉండడంతో అధిక మొత్తం రక్తం యూనిట్లు అవసరం పడుతున్నాయని, ఆస్పత్రిలో నిత్యం జరిగే రక్తహీనత గల రోగులకు, గర్భవతులకు,డెలివరీ సమయంలో,సాధారణ ఆపరేషన్ అవసర సమయంలో,ఆర్థోపెడిక్ ఆపరేషన్ సమయంలో రక్తదానం చేసిన వారి యొక్క రక్తాన్ని అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు.ఈ ప్రాంతంలోని ప్రజలు, యువత నాగర్ కర్నూల్ ప్రభుత్వ రక్త నిధికి ఈ ప్రాంత వాసులు రక్తం అందజేసి,రోగులకు ప్రాణదానంగా సహాయపడాలని ఆమె సూచించారు.రక్తం అందజేసిన వారికి 90 రోజులలో యధావిధిగా రక్తం పునరుత్పత్తి జరుగుతున్నట్లు ఆమె తెలిపారు.రక్తం కొరతగా ఉన్న దృష్ట్యా ఈ ప్రాంతవాసులు ప్రతిరోజు బ్లడ్ బ్యాంకులో ఉచితంగా రక్తదానం చేసి ధ్రువీకరణ పత్రం,రక్త పరీక్షల రిపోర్టులు పొందగలరని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ ఆర్ఎంఓ డాక్టర్ ఏ రోహిత్ కుమార్,నర్సింగ్ అధికారులు కిరణ్, కే.రామాంజనేయులు, సాయినాథ్,హెడ్ నర్స్ రాధా, ల్యాబ్ టెక్నీషియన్లు బి రాజు వెంకట్,దత్తాత్రేయులు, సిబ్బంది రామకృష్ణ హెల్త్ డెస్క్ ఇంచార్జ్ టీ.యాదగిరి నాగర్ కర్నూల్ యువత తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో బాధితురాలి వివరాల ప్రచారం నేరం

-సోషల్ మీడియాలో ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తే కఠిన చర్యలు..పెట్ బషీరాబాద్ పోలీసులు




సైబరాబాద్, మే 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పోక్సో చట్టం కింద నమోదైన ఎఫ్ఐఆర్ నెంబర్ 684/2026 కేసులో బాధిత బాలికకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు, అలాగే ఆమె తల్లిదండ్రుల వివరాలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రసారం అవుతున్నాయని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నెంబర్ 706/2026 నమోదు చేసినట్లు పెట్ బషీరాబాద్ పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో జువెనైల్ జస్టిస్ చట్టం సెక్షన్ 74, భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) సెక్షన్ 72(1), అలాగే పోక్సో చట్టం సెక్షన్ 23 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే, బాధిత బాలికకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు, కుటుంబ సభ్యుల వివరాలను ప్రచారం చేస్తున్న ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ ఖాతాల ఐడీలు, సంబంధిత యుఆర్ఎల్ లను గుర్తించి, ఆయా ఖాతాలను నిర్వహిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులకు పంపించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఇలాంటి సమాచారాన్ని ప్రచురించిన సోషల్ మీడియా నిర్వాహకులపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. పోలీసులు ప్రజలకు, సోషల్ మీడియా వినియోగదారులకు ప్రత్యేక విజ్ఞప్తి చేస్తూ..పోక్సో కేసులలో బాధిత చిన్నారుల వ్యక్తిగత వివరాలు, ఫోటోలు, వీడియోలు లేదా వారి తల్లిదండ్రుల సమాచారాన్ని బహిర్గతం చేయడం చట్టవిరుద్ధమని హెచ్చరించారు. ఇటువంటి చర్యలు బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు తీవ్ర మానసిక వేదన కలిగిస్తాయని తెలిపారు. ఇలాంటి పోస్టులు, వీడియోలు లేదా సమాచారాన్ని సోషల్ మీడియాలో షేర్ చేయడం, ఫార్వర్డ్ చేయడం లేదా ప్రచారం చేయడం చేసే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ స్పష్టం చేశారు.

## గిరిజన డీ ఎల్ ఎడ్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మే 31 వరకు దరఖాస్తుల స్వీకరణ -- ఐటిడిఏ పీవో బీ రాహుల్



భద్రాచలం : లోకల్ గైడ్ : 2026-28 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్రంలోని ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంత గిరిజన అభ్యర్థుల సంక్షేమార్థం భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక గిరిజన డి.ఎల్.ఎడ్ కళాశాలలో తెలుగు మీడియం రెగ్యులర్ డి.ఎల్.ఎడ్ కోర్సులో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కళాశాలలో మొత్తం 50 సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణకు చెందిన ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంత గిరిజన అభ్యర్థులు మాత్రమే ప్రవేశాలకు అర్హులని తెలిపారు. అభ్యర్థులు మే/జూన్ 2026 లేదా అంతకు ముందు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై కనీసం 45 శాతం మార్కులు సాధించి ఉండాలని చెప్పారు. ఇంటర్మీడియట్లో సాధించిన మెరిట్ ఆధారంగా ప్రవేశాలు కల్పించబడతాయని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మహిళలు మరియు ప్రత్యేక కేటగిరీలకు రిజర్వేషన్లు అమలు చేయబడతాయని వివరించారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు నెంబర్ 01 తేదీ 04-08-014, నెంబర్ 63 తేదీ 28 అక్టోబర్ 2013, నెంబర్ 22 తేదీ 29 మే 2014, నెంబర్ 10 తేదీ 12 ఏప్రిల్ 2017 ప్రకారం పూర్తి మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుందని తెలిపారు. ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారాలు ఉచితంగా లభిస్తాయని, ఏటూరు నాగారం, ఉట్నూర్, మన్ననూరు ఐటిడిఏ కార్యాలయాల్లో అలాగే గిరిజన డి.ఎల్.ఎడ్ కళాశాల భద్రాచలంలో పొందవచ్చని పేర్కొన్నారు. పోస్టు ద్వారా దరఖాస్తు పొందదలచిన అభ్యర్థులు రూ.10 స్టాంపుతో కూడిన స్వీయ చిరునామా కవర్ను ప్రిన్సిపాల్, గిరిజన విద్యా కళాశాల, భద్రాచలంకు పంపించాలని సూచించారు. దరఖాస్తులను పూర్తి స్థాయిలో నింపి ఈ నెల 31వ తేదీ లోగా సమర్పించాలని, అసంపూర్తి దరఖాస్తులు తిరస్కరించబడతాయని హెచ్చరించారు. మరిన్ని వివరాలకు 9959575539, 8639084543, 8309972776 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

## భద్రాచలంలో హోటళ్లపై ఆకస్మిక తనిఖీలు

నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

## ఆహార భద్రత అధికారి శరత్



భద్రాచలం : లోకల్ గైడ్ : భద్రాచలంలో అందిన ఫిర్యాదుల మేరకు పలు హోటళ్లు, బిర్యానీ పాయింట్లలో ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఆహార భద్రత అధికారి శరత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, వంటశాలల నిర్వహణ, నిల్వ విధానాలు, లైసెన్సుల అంశాలను అధికారులు పరిశీలించారు. తనిఖీలలో కొన్ని హోటళ్లు, ఆహార విక్రయ కేంద్రాలు సరైన లైసెన్సులు లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించిన అధికారులు, సంబంధిత యాజమాన్యాలకు ఒక వారం లోపు లైసెన్సులు పొందాలని సూచించారు. అలాగే హోటల్ ప్రాంగణాలు, వంటశాలలు పరిశుభ్రంగా ఉంచుతూ ఆహార భద్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. పరిశుభ్రత లోపాలు గుర్తించిన హోటళ్లకు ఒక వారం గడువు ఇచ్చినట్లు, అనంతరం మళ్లీ తనిఖీలు నిర్వహించి పరిస్థితులను సమీక్షిస్తామని శరత్ తెలిపారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో భాగంగా అధికారులు 3 యాక్ట్ నమూనాలు, 9 సర్వైలెన్స్ నమూనాలను సేకరించి ప్రయోగశాలకు విశ్లేషణ నిమిత్తం పంపినట్లు తెలిపారు. నివేదికలు వచ్చిన అనంతరం తదుపరి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన, సురక్షిత ఆహారం అందించడమే లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆహార భద్రత అధికారి శరత్ తెలిపారు.

# సమాచార హక్కు చట్టంతో పారదర్శకత, జవాబుదారీతనం

రాష్ట్ర సమాచార కమిషన్ చీఫ్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి

ఆర్.టీ.ఐ చట్టంపై పీఐఓలు, ఏపీఐఓలకు అవగాహన సదస్సు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), మే 15 : ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజలకు విశ్వాసాన్ని కల్పిస్తూ, పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించడమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశ్యమని రాష్ట్ర సమాచార కమిషన్ చీఫ్ కమిషనర్ డాక్టర్ జి.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం సమాచార హక్కు చట్టం - 2005 పై పీఐఓలకు, ఏపీఐఓలకు, అన్ని శాఖల అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రాష్ట్ర సమాచార కమిషన్ చీఫ్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయగా, సమాచార కమిషనర్లు పీ.వీ.శ్రీనివాస్ రావు, దేశాల



భూపాల్ లు హాజరయ్యారు. నిజామాబాదు జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య దేశంలో సమాచారం అందుబాటులో ఉంటేనే ప్రజలకు ఉపయోగమని, ప్రజలు కోరిన సమాచారాన్ని వారికి తెలియజేసే బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కును సమాచార హక్కు చట్టం ద్వారా కల్పించబడిందని గుర్తు చేశారు. ప్రభుత్వ కార్యాలయాలలో సమాచారం ప్రజలకు సంబంధించినదే అయినందున దానిని వారికి తెలుపడంలో అలసత్వ వైఖరి తగదని హితవు పలికారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రజాసేవకులం అన్న విషయాన్ని మరువరాదని సూచించారు. ఈ సందర్భంగా ఆయన సమాచార హక్కు చట్టంలోని 2 షెడ్యూళ్ళు, 6 చాప్టర్లు, 31 సెక్షన్ల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. సమాచార హక్కు చట్టం దరఖాస్తులకు సంబంధించి పీ.ఐ.ఓలు, ఏ.పీ.ఐ.ఓల సందేహాలను నివృత్తి చేశారు. థర్డ్ పార్టీ ఇన్ఫర్మేషన్, వ్యక్తిగతంగా అడిగే సమాచారం, ఇవ్వవలసిన సమాచారం, ఇవ్వకూడని సమాచారం, తదితర వాటి గురించి సవివరంగా తెలియజేశారు ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పారు. సమాచార చట్టం ప్రకారం సమాచారాన్ని కోరే హక్కు ప్రతి పౌరునికి ఉండడంతో పాటు, రికార్డులను, క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించే అధికారం కూడా ఉందని తెలిపారు. పౌరులు కోరినప్పుడే సమాచారం ఇవ్వడం కాకుండా, సమాచార హక్కు చట్టం, సెక్షన్ 4(1)బి ప్రకారం స్వచ్ఛందంగా సమాచారం ఇచ్చేలా అధికార యంత్రాంగాలు సమాయత్తం కావాలని సూచించారు. పబ్లిక్ అథారిటీ బాధ్యతలు, విధులు, నిర్వర్తించే పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు

4(1) బి రిజిస్టర్లను అప్డేట్ చేసుకోవాలని, వీటన్నిటిని ప్రజలకు తెలిసేవిధంగా వెబ్సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సమాచార హక్కు చట్టం లక్ష మందికి సమాచారం అందించడం జరిగిందని తెలిపారు. మరో 15000 వరకు అప్పీల్స్ రాష్ట్ర సమాచార కమిషన్ కు వస్తున్నాయని వివరించారు. ఇప్పటివరకు 20 జిల్లాలలో రాష్ట్ర సమాచార కమిషన్ పర్యటించిందని, సుదీర్ఘ కాలం నుండి పెండింగ్ లో ఉన్న పాత కేసులు అన్నింటిని పరిష్కరించడం జరిగిందని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు కోరుకున్న సమాచారాన్ని పొందే అవకాశం ఉన్నందున పిఐఓలు, అధికార యంత్రాంగాలు ప్రజల పక్షాన ఆలోచించి అడిగిన సమాచారాన్ని ఇవ్వాల్సిన గురుతర బాధ్యత వారిపై ఉందని అన్నారు.రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం అమలు భారతదేశంలో అమలు చేస్తున్న వివరాలు తెలియజేస్తూ అధికార యంత్రాంగాలు, పిఐఓలు సమాచార హక్కు చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. 1766 లోనే స్వీడన్ దేశంలో సమాచార హక్కు చట్టం అమలు ప్రారంభమైందని, 2005 సంవత్సరంలో భారతదేశంలో ఈ చట్టం అమల్లోకి వచ్చినట్లు వెల్లడించారు. అయినప్పటికీ ప్రపంచ దేశాల పరంగా చూస్తే ఆర్.టీ.ఐ అమలు విషయంలో భారతదేశం 4వ స్థానంలో ఉందని, దీని అమలును మరింత సమర్థవంతంగా చేస్తూ మన దేశాన్ని మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరు అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాచార కమిషనర్ పీ.వీ.శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం అమలు, ఉద్దేశ్యాలు, 4(1)ఎ కింద ఇచ్చే సమాచారం తెలియజేస్తూ ఎప్పటికప్పుడు రిజిస్టర్లలో వివరాలను అప్డేట్ చేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగాలపై ఉందని సూచించారు. సమాచార హక్కు చట్టంలోని 6(3) కింద దరఖాస్తును చక్కగా చదివి ఆకళింపు చేసుకోవాలని, ఫస్ట్ అప్పిలేట్ అథారిటీ సరైన రీతిలో స్పందిస్తే సెకండ్ అప్పిలేట్ అథారిటీ వరకు అప్పీల్స్ అన్నారు. సమాచార హక్కు చట్టం కింద వచ్చే దరఖాస్తులు అనగానే అనేక మంది ఆందోళనకు గురి అవుతారని, ఎలాంటి అనుమానాలు, అపోహలకు గురి కాకుండా దరఖాస్తుదారు కోరిన మేరకు రికార్డులలో ఉన్న సమాచారాన్ని అందించాలని సూచించారు. ఈ సందర్భంగా పలు పెండింగ్ కేసులను ఆర్.టీ.ఐ కమిషన్ చీఫ్ కమిషనర్, కమిషనర్లు పరిశీలించి పరిష్కరించారు. కాగా, సదస్సుకు హాజరైన రాష్ట్ర సమాచార కమిషన్ చీఫ్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డికి, కమిషనర్లు దేశాల భూపాల్, పీ.వీ.శ్రీనివాస్ రావులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇతర జిల్లా అధికారులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. సదస్సులో అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్, డీ.ఎఫ్.ఓ సిద్దార్థ్ విక్రం సింగ్, అదనపు డీ.సీ.పీ ప్రకాశ్, డీ.ఆర్.ఓ బి.గీత, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతన్నకు కొండంత అండ!

ధాన్యం కొనుగోలు కేంద్రంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు భరోసా!

వాతావరణ మార్పుల వేళ రైతులకు ధైర్యం చెప్పిన ఎస్పీ

సుజాతనగర్ ఐకేపీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా పోలీస్ బాస్

గన్నీ బ్యాగులు, రవాణా, తార్పాలిన్లపై అధికారులకు కీలక ఆదేశాలు



భద్రాద్రి కొత్తగూడెం, లోకల్ గైడ్ :ఒకవైపు ఆకాశంలో కారుమబ్బులు మరోవైపు ప్రకృతి వైపరీత్యాలు ఎప్పుడు ముంచెత్తుతాయో తెలియని అయోమయం పండించిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల్లో ఎదురుచూస్తున్న అన్నదాతల గుండెల్లో ఆందోళన, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ బాస్ రోహిత్ రాజు ఐపీఎస్ రైతులకు కొండంత అండగా నిలిచారు. ప్రభుత్వం కల్పించే ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా, శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా తామున్నామంటూ భరోసానిచ్చారు. శుక్రవారం నాడు ఆయన సుజాతనగర్ మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని (ఐకేపీ సెంటర్) ఆకస్మికంగా సందర్శించి, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు.?రైతులతో ముఖాముఖి.. సమస్యలపై ఆరా?ధాన్యం కొనుగోలు కేంద్రానికి చేరుకున్న ఎస్పీ రోహిత్ రాజు, అక్కడ వేచి ఉన్న రైతులతో నేరుగా మాట్లాడారు. కొనుగోలు ప్రక్రియలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రైతులు తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించారు. అక్కడే ఉన్న ఇతర శాఖల అధికారులతో మాట్లాడి, ఆ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.గన్నీ బ్యాగులు, రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టండి?ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ రైతులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా చూడాలని తెలంగాణ ప్రభుత్వం ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేసిందని గుర్తుచేశారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేందుకు రవాణా సౌకర్యాన్ని వేగవంతం చేయాలని, అకాల వర్షాల ముప్పు ఉన్నందున ధాన్యం తడవకుండా తార్పాలిన్ పట్టాలను అందుబాటులో ఉంచి రైతులకు అండగా నిలబడాలని అధికారులకు సూచించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే రైతులు అధైర్యపడకుండా, సంబంధిత అధికారులతో పాటు వెంటనే పోలీసులకు కూడా సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. అనంతరం కేంద్రంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు విధానాన్ని, నాణ్యతా ప్రమాణాల గ్రేడింగ్ పద్ధతిని ఆయన అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు.అధికారుల సమన్వయం ముఖ్యంజిల్లాలోని అన్ని పరిధుల్లోని పోలీస్ అధికారులు ఇతర శాఖల అధికారులతో నిరంతరం సమన్వయం పాటిస్తూ, తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు సందర్శించాలని ఎస్పీ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ?ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు



రమాదేవి, రవి, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీస్ సిబ్బందితో పాటు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కష్ట కాలంలో జిల్లా ఎస్పీ స్వయంగా వచ్చి తమను పరామర్శించి, ధైర్యం చెప్పడం పట్ల సుజాతనగర్ రైతాంగం హర్షం వ్యక్తం చేసింది.

# చెంచుల జీవనోపాధి అభివృద్ధికి టీజీఐఎల్పీ కీలకం

జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా ,నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఆదివాసి గిరిజన అత్యంత పేద, వెనుకబడిన వర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న తెలంగాణ ఇన్‌క్లూజివ్ లైవ్లీహుడ్స్ ప్రోగ్రాం (టీజీఐఎల్పీ)ను సమర్థవంతంగా అమలు చేసి చెంచు గిరిజన కుటుంబాలను ఆర్థికంగా స్వావలంబన దిశగా తీసుకెళ్లాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ పెంట గ్రామాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, అత్యంత పేదరిక పరిస్థితుల్లో జీవిస్తున్నట్లు గుర్తించిన 34 చెంచు కుటుంబాలతో సమావేశమై వారి సమస్యలను నేరుగా కలెక్టర్



తెలుసుకున్నారు. కుటుంబాల జీవన విధానం, ఉపాధి అవకాశాలు, ఆరోగ్య పరిస్థితులు, పిల్లల విద్య, తాగునీటి సౌకర్యాలు వంటి అంశాలపై సమగ్రంగా ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....,

చెంచు గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తరతరాలుగా అడవులపై ఆధారపడి జీవిస్తున్న చెంచు కుటుంబాలను ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధిలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. టీజీఐఎల్పీ కార్యక్రమం ద్వారా ఎంపిక చేసిన కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాలు కల్పించి, వారిని స్వయం ఆదాయం పొందే స్థాయికి చేర్చాలని అత్యంత పేదరికంలో ఉన్న కుటుంబాలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగానే కాకుండా, ఆర్థికంగా నిలదొక్కుకునే కుటుంబాలుగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి కుటుంబానికి వారి సామర్థ్యాలు, ఆసక్తులను ఆధారంగా చేసుకుని ప్రత్యేక జీవనోపాధి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. పశుపోషణ, కోళ్ల పెంపకం, చిన్నచిన్న వ్యాపారాలు, అటవీ ఉత్పత్తుల ఆధారిత ఉపాధి, వ్యవసాయ అనుబంధ రంగాల్లో శిక్షణలు ఇచ్చి ఆదాయ వనరులు పెంచాలని అధికారులకు ఆదేశించారు.చెంచు మహిళల ఆర్థిక సాధికారతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, మళ్లీ 20వ తేదీన సందర్శిస్తానని అప్పటివరకు వారికి అనువైన స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించాలని కోరారు మహిళా సంఘాల ద్వారా పొదుపు అలవాట్లు పెంపొందించి, బ్యాంకు లింకేజీలు కల్పించడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించాలని, గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందించి ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.మల్లాపూర్ పెంటలో మౌలిక వసతుల కొరతపై గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, తాగునీరు, విద్యుత్, రహదారులు, ఆరోగ్య సేవలు, విద్యా సౌకర్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పిల్లలు చదువుకు దూరం కాకుండా ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో ప్రవేశాలు కల్పించాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన చెంచు కుటుంబాలకు చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని, పింఛన్లు, రేషన్, ఆరోగ్య భద్రత పథకాలు, గృహ నిర్మాణ పథకాలు వంటి ప్రయోజనాలు అందకుండా ఎవరూ మిగలకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.చెంచు కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు మానవీయ దృక్పథంతో పరిష్కరించాలని, గ్రామ స్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యం కేవలం సాయం అందించడం మాత్రమే కాకుండా, ప్రతి కుటుంబం గౌరవప్రదమైన జీవితం గడపగలిగే స్థాయికి తీసుకెళ్లడమేనని కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పిడి చిన్న ఓబులేష్, అచ్చంపేట ఆర్డీవో యాదగిరి గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యం... నేరాల నియంత్రణే పోలీసు శాఖ ధ్యేయం.. వన్ టౌన్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాసరావు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రజల రక్షణ,భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యమని,శాంతి భద్రతల పరిరక్షణ,నేరాల నిర్మూలనే ధ్యేయంగా పోలీసులు పనిచేస్తున్నామని బెల్లంపల్లి వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్‌కె శ్రీనివాస్‌రావు అన్నారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు,బెల్లంపల్లి ఎసిపి కిరణ్ కుమార్ పర్యవేక్షణలో శుక్రవారం తెల్లవారుజామున వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బెల్లంపల్లి బస్తీలో శుక్రవారం ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు.మందస్తుగా బస్తీలోని అనుమానిత ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ ప్రాంతానికి కొత్తగా వచ్చిన వ్యక్తుల వివరాలను సేకరించి,సరైన ధ్రువపత్రాలు లేని 50ద్విచక్ర వాహనాలు,6ఆటోలను సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతు ప్రజల భాగస్వామ్యంతోనే సంపూర్ణ నేర నిర్మూలన సాధ్యమన్నారు.బస్తీలో అపరిచితులు,నేర చరిత్ర కలిగిన వారు ఆశ్రయం పొందుతున్నట్లు అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు రహస్యంగా సమాచారం అందించాలని కోరారు.యువత గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.కాలనీల స్వీయరక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని,పోలీసుల పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి,డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 20మంది పోలీస్ అధికారులు,సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# విజ్ఞాన బండగారాలు గ్రంథాలయాలు మండల విద్యాధికారి గణేష్ సింగ్



నారాయణపేట మే 15:గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలని ప్రతి విద్యార్థి ప్రతిరోజు గ్రంథాలయ!మునకు వెళ్లి పుస్తకాలు దినపత్రికలు చదవడం అలవాటు చేసుకోని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని మండల విద్యాధికారి గణేష్ సింగ్ తెలిపారు, శుక్రవారం జాతీయ గ్రంథాలయ దినోత్సవం పురస్కరించు కొని మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయంలో లైబ్రరియన్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటికార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి గణేష్ సింగ్ హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు, ప్రతిరోజు వార్త దినపత్రికలు మహనీయుల చరిత్రలు, గత దశాబ్దాల పాలకుల చరిత్రలు ,దేశానికి సంబంధించిన పుణ్యక్షే త్రాలు, కథ లకు సంబం ధించిన పాఠ్యపుస్తకాలు గ్రంథాలయంలో లభిస్తాయని వాటిని విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు, అనంతరం మండల విద్యాధికారి గణేష్ సింగ్ ను లైబ్రరీయన్ కృష్ణ య్య శాలువతో సన్మానించా రు, అనంతరం మిఠాయి పంచడం జరిగింది ,,ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు రమేష్ గౌడ్, స్థానికులు చంద్రశేఖర్ రెడ్డి ,చాకలినరసింహులు ,లక్ష్మి, యువకులు కిరణ్, కార్తీక్ విద్యార్థులు చిన్నారులు పాల్గొన్నారు,

# కాంగ్రెస్పాలనలో సాకారమైన సొంతింటి కల:ఆనంద్ గౌడ్



నారాయణపేట మే 15:కాంగ్రెస్ పాలన సీఎం.రేవంత్ రెడ్డి పాలనలో పేదోడి సొంతింటి కల సాకారం అయిందని మాగనూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ అన్నారు.శుక్రవారం మాగ నూరు మండలంలో నీ మందిపల్లి, బైరంపల్లి గ్రామాలలో మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ నూతన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు ప్రారంభిం చారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంపన్న, ఉప సర్పంచ్ డి సుప్రియ , మార్కెట్ డైరెక్టర్ శంకర్ లింగం , నాయకులు శివరాం రెడ్డి ,ఆనంద్ గ్రామపంచా యతీ సభ్యులు, నాయకులు రంగప్ప , గోపాల్ రెడ్డి ప్రలాదిరెడ్డి, గోపాల్ ,రాము , తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నూతన గ్రంథాలయాల ఏర్పాటు శుభ పరిణామం : గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు



కొత్తగూడెం : లోకల్ గైడ్ : విద్యా వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో నూతన గ్రంథాలయాల ఏర్పాటుకు జీవో తీసుకురావడం శుభ పరిణామమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల జీవితాలను మార్చే విధంగా ప్రభుత్వం విద్యా రంగంలో సంస్కరణలు తీసుకొస్తోందని పేర్కొంటూ గ్రంథాలయ చైర్మన్ వీరబాబు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం నిర్వహించారు. విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని పాలాభిషేకం చేశారు. విద్యా వ్యవస్థను పూర్తిగా మారుస్తూ పేద విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, పలు సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు. విద్యార్థులను గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలు మరియు ఇతర కార్యక్రమాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు అందజేశారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు కోరారు.

# సీఎంఆర్ చెక్కుల పంపిణీ చేసిన డీజే ఎలిపి నేత మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 15 (లోకల్ గైడ్) నిర్మల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 84 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.22 లక్షల 26 వేల విలువైన జవీ=ఖీ చెక్కులను బీజేఎల్పీ నేత, ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు పంపిణీ చేశారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 15 (లోకల్ గైడ్)లక్ష్మణ్ చందా మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని కుటుంబ అభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే గారు సూచించారు.మామడ మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని కుటుంబ అభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే గారు సూచించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలు

విద్యా వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ ఉత్సవం నిర్వహణ



భద్రాచలం : లోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలు మరియు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలంలో ఐదవ రోజు సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలు, గ్రంథాలయ ఉత్సవం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ తెలిపారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమాలు తెలుగు విభాగాధిపతి డాక్టర్ కపిల భారతి ఆధ్వర్యంలో జరిగాయి. ముఖ్య అతిథిగా భద్రాచలం పట్టణ ప్రముఖ కాంట్రాక్టర్, శ్రీ శ్రీ కళా వేదిక




అధ్యక్షుడు పాకాల దుర్గాప్రసాద్ హాజరై కార్యక్రమాలను తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్‌బీజడ్ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని సంజన కూచిపూడి నృత్యంతో ఆకట్టుకోగా, బీజడ్‌సీ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని నందిని దేశభక్తి గీతంతో అలరించింది. కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ సుబ్బరాజు ఏకపాత్రాభినయం ప్రదర్శించి ఆహూతులను మెప్పించారు. అనంతరం గ్రంథాలయ ఉత్సవాల్లో భాగంగా భద్రాచలం గ్రంథాలయ అధికారి జానీ పాల్గొని విద్యార్థులకు గ్రంథాలయాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నండూరి రాంబాబు తో పాటు కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ ..



బెల్లంపల్లి (లోకల్ గైడ్)గెల్లి జయరాం యాదవ్,లక్ష్మి వివాహ వార్షి కోత్సవం సందర్భంగా తిలక్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం పట్టణంలో అంబలి పంపిణీ చేశారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం అంబేద్కర్ చౌరస్తా మార్కెట్ ఏరియాలో భవన నిర్మాణ కార్మికులకు నిరుపేదలకు కూలీలకు ఆటో డ్రైవర్లకు బాటసారులకు చిరు వ్యాపారస్తులు సుమారు 500మందికి ఉచితంగా అంబలి పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.గత 51రోజుల నుండి పలువురు దాతల సహకారంతో ప్రతిరోజు అంబలి పంపిణీ ద్వారా ప్రజల దాహాన్ని తీర్చే ప్రయత్నం చేస్తున్నామని సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కజ్జం రమేష్,రత్నం ఐలయ్య,ముత్తె వెంకట్ రాజం,గంట శ్రీనివాస్,భోగ శ్రీనివాస్,మాదరవేణి రాజేందర్,కందుల శ్రీనివాస్,కందుల సత్తయ్య,నాగుల లింగయ్య,హరిదాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చదువుతోపాటు పరిశోధన విధానములో విద్య

నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 15 (లోకల్ గైడ్):నిర్మల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మామడ మండల కేంద్రంలోని పరిమండల్ గ్రామంలో రూ.13.50 లక్షల వ్యయంతో నిర్మించిన ఆధునిక సైన్స్ ల్యాబ్ భవనాన్ని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు మరియు అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ గారి తో కలిసి ప్రారంభించారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సైన్స్ విభాగంలో ప్రాయోగిక పరిజ్ఞానం అందించాలనే ఉద్దేశ్యంతో ఈ ల్యాబ్ భవనాన్ని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు. ఆధునిక పరికరాలతో ఏర్పాటు చేసిన ఈ సైన్స్ ల్యాబ్ ద్వారా విద్యార్థులు మరింత మెరుగైన విద్యను అభ్యసించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.. భవిష్యత్తులో కూడా నియోజకవర్గంలోని పాఠశాలల అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.పరిమండల్ గ్రామంలో రూ.40 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన మామడ మండల కేంద్రంలోని పరిమండల్ గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న వి.ఓ. బిల్డింగ్‌లు, వర్క్ షెడ్లు, డ్రైనేజీ మరియు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు.గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు



(లోకల్ గైడ్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలుస్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాల సందర్భంగా ఐదవ రోజు గ్రంథాలయ పుస్తక ప్రదర్శనా కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల లైబ్రరీ కన్వీనర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పోరిక రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ.. గ్రంథాలయాలు జ్ఞానానికి నిధులని, సమాజానికి వెలుగునిచ్చే దీపాలని కొనియాడారు. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సమాచార సేకరణ కోసం పుస్తకాలు, వార్తాపత్రికలు, జర్నల్స్ చదివే అలవాటు చేసుకోవాలని కోరారు. మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే సంకల్పంతో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక కృషి చేసి ఈ ప్రాంతానికి ఇంటర్మీడియట్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలలను తీసుకువచ్చారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కళాశాల గ్రంథాలయానికి అవసరమైన అకాడమిక్ పుస్తకాలతో పాటు, పోటీ పరీక్షలకు ఉపయోగపడే మెటీరియల్‌ను కూడా అందజేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే కళాశాలలో ఉన్న ఇతర సమస్యలను మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయ్ కుమార్ మాట్లాడుతూ.. “చిరిగిన చొక్కా అయినా తొడుక్కో, కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో” అనే కందుకూరి వీరేశలింగం పంతులు సూక్తిని గుర్తు చేస్తూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గ్రంథాలయాల పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. కళాశాల గ్రంథాలయంలో పుస్తకాల కొరత ఉన్న నేపథ్యంలో, చైర్మన్ కోట రాజబాబు స్పందించి పుస్తకాలు అందజేస్తానని ప్రకటించడం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు.అనంతరం కళాశాల సిబ్బంది చైర్మన్ కోట రాజబాబును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గుడాల శ్రీనివాస్, జువ్వజీ తిరుపతి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, వివిధ విభాగాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే గోదాములకు చేర్చాలి:

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 15 (లోకల్ గైడ్): రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే గోదాములకు తరలించి భద్రపరచాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సారంగాపూర్ మండలంలోని చించోలి (బి) గ్రామంలో గల గోదామును పరిశీలించారు. ధాన్యం అన్లోడ్ అవుతున్న తీరును చూశారు. అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఇప్పటివరకు గోదాములో నిల్వచేసిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. తగినంత మంది హమాలీలతో అన్లోడింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి, లారీలను వేగవంతంగా ఖాళీ చేయాలన్నారు. అన్లోడింగ్ పూర్తయిన వెంటనే లారీలు తిరిగి కొనుగోలు కేంద్రాలకు తిరిగి పంపాలని తెలిపారు. ఎక్కడ కూడా కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యం నిల్వ ఉండరాదని అన్నారు. ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు. ఈ గోదాము పరిశీలన ప్రక్రియలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్ తహసిల్దార్ విజయ కాంతారావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీల సంక్షేమం, హక్కుల రక్షణకు కట్టుబడి ఉన్నాం దళితవాడల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం అట్రాసిటీ కేసుల్లో జాప్యం లేకుండా పరిహారం అందించాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల్ శంకర్

అదిలాబాద్ జిల్లా మే 15 (లోకల్ గైడ్):జిల్లాలో షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) సంక్షేమానికి, వారి చట్టపరమైన హక్కుల రక్షణకు యంత్రాంగం పూర్తిగా కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, ఎస్సీ సామాజిక వర్గాల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చట్టపరమైన రక్షణలు క్షేత్రస్థాయిలోని అర్హులైన నిరుపేదలకు నేరుగా చేరాలని ఆకాంక్షించారు. దళితవాడల్లో మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సంక్షేమ నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత పాటించాలని, బాధితులకు సకాలంలో న్యాయంతో పాటు పరిహారం అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, ఎస్సీల రక్షణకు సంబంధించిన చట్టాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని, బాధితులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారాన్ని తక్షణమే విడుదల చేయాలని పోలీస్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు.విజిలెన్స్ కమిటీ తరచుగా సమావేశమై కేసుల పురోగతిని సమీక్షించాలని, ఎస్సీలపై ఎలాంటి వేధింపులు జరగకుండా యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామ స్థాయిలో పౌర హక్కుల దినోత్సవాలను పకడ్బందీగా నిర్వహించి ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంచాలన్నారు.అర్హులైన ఎస్సీ యువతను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు స్వయం ఉపాధి పథకాల ద్వారా పూర్తి స్థాయిలో చేయూతనిస్తామని కలెక్టర్ వెల్లడించారు. వివిధ పథకాల కింద పెండింగ్‌లో ఉన్న సబ్సిడీ యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఏఎస్పీ ఋత్విక్ సాయి కొట్టే, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సునీత, ఆర్డీవో జగదీశ్వర్ రావ్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జనహిత అన్నపూర్ణ ఆధ్వర్యంలో అన్నదానం




బెల్లంపల్లి (లోకల్ గైడ్)జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ నేతృత్వంలో అన్నదాన 407వ సారి బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ కాంటా చౌరస్తా వద్ద శుక్రవారం అన్నదానం చేశారు.ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతు జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 407వ సారి దాత అంబేద్కర్ రడగంబాల వాస్తవ్యులు ఆయిల్ల ప్రభావతి,విజయ్ దంపతుల కుమారుడు మీనన్ 3వ పుట్టినరోజు సందర్భంగా యాచకులు,నిరుపేదలు,కూలీలు,చిరువ్యాపారులు,బాటసారులకు ఒక పూట ఆకలి తీర్చేందుకు ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుమారు180మందికి ఒక పూట భోజనం అందించామని,జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతానికై మరికొంత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్,కార్యవర్గ సభ్యులు చిలుముల సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతోనే విజ్ఞాన శిఖరాలకు చేరవచ్చు మొబైల్ వినియోగం తగ్గించి గ్రంథాలయాలకు రావాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అదిలాబాద్ జిల్లా మే 15 (లోకల్ గైడ్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' విద్యా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన 'లైబ్రరీ డే' వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో విద్యార్థులు, యువత మొబైల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించి, గ్రంథాలయాలను ఎక్కువగా సందర్శించే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు.గ్రంథాలయాలు జ్ఞానానికి హృదయ స్పందన వంటివని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఇవి బలమైన పునాది వేస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు.“విద్య పేదవారి తలరాతను, రాష్ట్ర భవిష్యత్తును మారుస్తుందనే నినాదాన్ని గుర్తు చేస్తూ, ప్రతి విద్యార్థి పుస్తక పఠనాన్ని నిత్య అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, గ్రంథాలయాల్లో అందుబాటులో ఉన్న అపారమైన జ్ఞాన సంపదను వినియోగించుకుని సమాజంలో గొప్ప నాయకులుగా ఎదగాలని



ఆకాంక్షించారు.గ్రంథాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలు, బుక్ టాక్స్ పఠన కార్యక్రమాలు విద్యార్థులను, సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.గ్రంథాలయాన్ని చురుగ్గా వినియోగిస్తూ నిరంతరం పఠనంలో పాల్గొంటున్న ఉత్తమ పాఠకులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి, వారికి పుస్తకాలను బహూకరించారు.జిల్లాలో పఠన సంస్కృతిని మరింత బలోపేతం చేయడానికి కమ్యూనిటీ రీడింగ్ డ్రైవ్, పుస్తక విరాళాల సేకరణ వంటి వినూత్న కార్యక్రమాలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు.చివరగా, “నేడు చదవండి -- రేపు నాయకులుగా ఎదగండి” అనే స్ఫూర్తిదాయక సందేశంతో విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, వివిధ శాఖల అధికారులు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.'

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
శనివారం - 16 -మే - 2026

# హీట్ బీటర్స్.. కూల్‌గా ఉంచే బెస్ట్ గాడ్జెట్స్!



వేసవిలో ఎండ ఎంత పెరిగినా, మిమ్మల్ని మాత్రం కూల్‌గా ఉంచే బెస్ట్ హెల్పర్స్ ఈ చిన్న గాడ్జెట్స్! ఇవి వేసవి కాలంలో చాలా ఉపయోగపడతాయి. ధర కూడా కొంత తక్కువగానే ఉండటం గమనార్హం. వీటి గురించి మరిన్ని వివరాలు ఇక్కడ..

## చల్లని టచ్‌తో గ్లోయింగ్ స్కిన్!

వేసవిలో కూడా మీ ఫేస్ ఎప్పుడూ ఫ్రెష్‌గా, గ్లోయింగ్‌గా కనిపించాలని అనుకుంటున్నారా? అయితే ఈ చిన్న ఐస్ రోలర్ బ్యూటీ టూల్ మీ డైలీ స్కిన్ కేర్‌లో ఒక సూపర్ హెల్పర్ అవుతుంది. దీనిని ఫ్రిజ్‌లో కొద్దిసేపు పెట్టి, తర్వాత ముఖంపై నెమ్మదిగా రోల్ చేస్తే చల్లని థెరపీ లభిస్తుంది. ఇది ముఖానికి రిఫ్రెషింగ్ ఫీలింగ్ ఇచ్చి, పఫీనెస్ తగ్గించడంలో, స్కిన్ మరింత ఫ్రెష్‌గా కనిపించడంలో సహాయపడుతుంది. సిలికాన్‌తో తయారైన ఈ రోలర్ మళ్లీ మళ్లీ వాడుకునేలా డ్యూరబుల్‌గా డిజైన్ చేశారు. నీళ్లు లేదా గ్రీన్ టీ, రోజ్ వాటర్ లాంటి వాటితో ఫ్రీజ్ చేసి మీకు నచ్చిన విధంగా ఉపయోగించుకోవచ్చు. ధర కేవలం రూ. 140 మాత్రమే!


## మెడలోనే రక్షణ కవచం!

బయట అడుగు పెడితే చాలు... దుమ్ము, ధూళి, పొగతో ఊపిరి పీల్చుకోవడం ఇబ్బందిగా ఉందా? అయితే వేరబుల్ పోర్టబుల్ ఎయిర్ ప్యూరిఫైయర్ మీ దగ్గర ఉండాల్సిందే! ఇది మీ మెడలో ఉంటే చాలు, మీరు ఎక్కడికి వెళ్లినా చల్లని, స్వచ్ఛమైన గాలి మీ వెంటే ఉంటుంది! గాలిలోని అత్యంత సూక్ష్మమైన కాలుష్య కణాలను, పొగను సెకన్లలో తొలగించి, ఇది గాలిని 99 శాతం స్వచ్ఛంగా మారుస్తుంది. పైగా ఫిల్టర్ మార్చాల్సిన అవసరం లేకుండా సులభంగా వాడుకునేలా డిజైన్ చేశారు. ట్రావెల్‌లో, ఆఫీస్‌లో లేదా బయట ఎక్కువసేపు ఉండాల్సిన వారికి ఇది ఒక స్మార్ట్ సపోర్ట్. ధర కేవలం రూ. 3,200.

## కూల్‌గా గేమ్ ఆడండి!

వీడియో గేమ్స్ ఆడేటప్పుడు లేదా వీడియోలు ఎక్కువసేపు చూస్తుంటే ఫోన్ వేడెక్కి స్లో అవుతుందా? అయితే ఈ చిన్న 'ఫోన్ కూలర్' మీకు ఒక సూపర్ సొల్యూషన్. ఈ కూలర్‌ను ఫోన్‌కు జత చేస్తే చాలు, వేడి త్వరగా తగ్గించి ఫోన్‌ను కూల్‌గా ఉంచుతుంది. రెండు పవర్ మోడ్స్ ఉండటంతో అవసరానికి తగ్గట్టు కూలింగ్ లెవల్‌ను ఎంచుకోవచ్చు. గేమింగ్, వీడియో స్ట్రీమింగ్ లేదా లాంగ్ కాల్స్ సమయంలో ఇది మంచి సపోర్ట్‌గా ఉంటుంది. చిన్న సైజ్‌లో ఉండటం వల్ల ఫోన్ పట్టుకున్నప్పుడు ఏ అసౌకర్యం కలగదు. పైగా ఎక్కువ శబ్దం చేయకుండా నిశ్శబ్దంగా పనిచేస్తుంది. ధర కేవలం రూ. 1,100.

# తప్పుగా అర్థం చేసుకుంటున్నాయి!




కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని భావిస్తున్న తరుణంలో భారతీయ భాషల విషయంలో ప్రస్తుత ఏఐ టూల్స్ డొల్లతనాన్ని 'హుమిన్ ల్యాబ్స్' అధ్యయనం బట్టబయలు చేసింది. గూగుల్, ఓపెన్ ఏఐ వంటి అంతర్జాతీయ దిగ్గజాల మోడళ్లు సైతం భారతీయ భాషలను పాఠకులకు స్పష్టంగా తెలియజేయడం(ట్రాన్స్‌క్రిప్షన్)లో విఫలమవుతున్నాయని ఈ నివేదిక తెలియజేస్తోంది.

## మూడు పదాల్లో ఒకటి తప్పు

ఫిజికల్, వాయిస్ ఏఐ డేటా మౌలిక సదుపాయాల రంగంలో సర్వీసులు అందిస్తున్న హుమిన్ ల్యాబ్స్ అధ్యయనం ప్రకారం, ప్రసిద్ధ ఏఐ మోడళ్లు భారతీయ భాషలను వినేటప్పుడు ప్రతి మూడు పదాల్లో ఒకదాన్ని తప్పుగా అర్థం చేసుకుంటున్నాయి. ముఖ్యంగా భారతీయులు సహజంగా మాట్లాడే మిశ్రమ ప్రసంగం(ఇంగ్లీష్ంహిందీ లేదా మరేదైనా భాష ం ఇంగ్లీష్) విషయంలో ఈ సాధనాలు తడబడుతున్నాయి. వాక్యం మధ్యలో వచ్చే ఆంగ్ల పదాలను ఇవి పూర్తిగా వదిలేయడం లేదా తప్పుగా మార్చడం వల్ల అర్థం పూర్తిగా మారిపోతోంది. 'ప్రస్తుత ఏఐ ప్రొవైడర్లు ఇంటర్నెట్ డేటాతో శిక్షణ పొందిన సెట్లను ఉపయోగించి తమకు తామే మార్కులు వేసుకుంటున్నారు. కానీ గ్లోబల్ సౌత్ (భారత్ వంటి దేశాలు) వినియోగదారులు వాస్తవంగా ఎలా మాట్లాడుతారో ఈ గణాంకాలు ప్రతిబింబించవు. అసంబద్ధమైన వివరాలు చూసి సంస్థలు నిర్ణయాలు తీసుకోవడం ఆందోళనకరం' అని హుమిన్ ల్యాబ్స్ సహ వ్యవస్థాపకుడు మనీష్ అగర్వాల్ తెలిపారు.

## బెంచ్ మార్క్ స్కోర్లు

హుమిన్ ల్యాబ్స్ రూపొందించిన 'బ్రిడ్జ్' అనే గ్లోబల్ ఎవాల్యుయేషన్ బెంచ్ మార్క్ ద్వారా పలు సంస్థల పనితీరును విశ్లేషించారు.

| ఏఐ మోడల్ / ప్రొవైడర్ | సెమాంటిక్ గ్యాప్ స్కోర్ (కచ్చితత్వం) | ప్రస్తుత పరిస్థితి |
|---|---|---|
| దీప్ గ్రామ్ నోవా-30.906 | | ప్రస్తుతానికి అగ్రస్థానంలో ఉంది |
| సర్వం ఏఐ (సారస్ ఎ3) | 20.2% | గ్లోబల్ మోడళ్ల కంటే మెరుగైన 3వ స్థానం |
| ఓపెన్ ఏఐ | ~ 0.4 | ఆశాజనకంగా లేదు |
| అమెజాన్ ట్రాన్స్ స్క్రైబ్ | 0.199 | అత్యంత బలహీనమైన ప్రదర్శన |

గమనిక: జెమిని 2.5 ఫ్లాష్, ఎలెవెన్ ల్యాబ్స్ వంటి టూల్స్ కూడా ఈ అధ్యయనంలో భాగంగా ఉన్నాయి.

## స్వదేశీ టూల్స్ మెరుగైనప్పటికీ.. సవాళ్లు తప్పవు

భారతీయ స్టార్టప్ 'సర్వం ఏఐ' రూపొందించిన సారస్ వీ3, గూగుల్ జెమిని, మైక్రోసాఫ్ట్ అజూర్ వంటి దిగ్గజాల కంటే మెరుగైన ఫలితాలను చూపడం విశేషం. వర్డ్ ఎర్రర్ రేట్ (డబ్ల్యూఈఆర్) పరంగా ఇది 20.2 శాతంతో మూడో స్థానంలో నిలిచింది. అయితే, మిశ్రమ ప్రసంగం విషయానికి వస్తే ఇది కూడా 0.588 స్కోరులో నిలిచింది.

## వర్డ్ ఎర్రర్ రేట్ కొలమానం సరిపోదు

పరిశ్రమలో సాధారణంగా వాడే వర్డ్ ఎర్రర్ రేట్ భారతీయ భాషల వైఫల్యాలను పట్టుకోవడంలో విఫలమవుతోందని హుమిన్ ల్యాబ్స్ సహ వ్యవస్థాపకుడు ఇశాంక్ గుప్తా అభిప్రాయపడ్డారు. 'ఇంగ్లీష్ ఫోనాలజీ(భాషలో అర్థాన్ని ఎలా మారుతుంది అనే అంశాలను అధ్యయనం చేసే శాస్త్రాన్నే ఫోనాలజీ అంటారు) కోసం రూపొందించిన స్కోరింగ్ సిస్టమ్‌తో ఇండిక్ భాషలను మదింపు చేయడం సరికాదు. హిందీలో రాణించిన మోడల్ తెలుగులోనో, తమిళంలోనో రాణించాలని లేదు' అని ఆయన పేర్కొన్నారు.

# భారత్ 'మిషన్ దృష్టి' సక్సెస్: ప్రశంసలు కురిపించిన మస్క్!

బెంగళూరుకు చెందిన స్టార్టప్ గెలాక్సీఐ రూపొందించిన 'మిషన్ దృష్టి' ఉపగ్రహ ప్రయోగం విజయవంతమైంది. ఈ విజయంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించగా.. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కూడా అభినందనలు తెలిపారు. కాలిఫోర్నియా నుంచి స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా మిషన్ దృష్టి ఉపగ్రహాన్ని ప్రయోగించారు. ఇది ప్రపంచంలోనే మొదటి 'ఆప్టోసార్' శాటిలైట్‌గా గుర్తింపు పొందింది. ఇది ఎలక్ట్రో ఆప్టికల్ , సింథటిక్ అపర్చర్ రాడార్ సాంకేతికతల కలయికతో రూపొందింది. జుూ సిస్టమ్ ద్వారా.. స్పష్టమైన, వాతావరణంలోని హై క్వాలిటీ ఫోటోలను పొందవచ్చు. ూూ= సాంకేతికత ద్వారా వర్షం, మబ్బులు, రాత్రి వంటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా సమాచారాన్ని సేకరించవచ్చు. ఈ రెండు టెక్నాలజీలు కలిసి ఉండటం వల్ల.. భూమి పరిశీలనలో ఉన్న పరిమితులను అధిగమించవచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల వ్యవసాయం, రక్షణ, విపత్తు నిర్వహణ, సముద్ర పర్యవేక్షణ, మౌలిక వసతుల ప్రణాళిక వంటి అనేక రంగాలకు ఉపయోగకరమైన డేటా లభిస్తుంది. ప్రధాని నరేంద్ర మోదీ.. ఈ ప్రాజెక్ట్‌ను భారత యువత ప్రతిభకు నిదర్శనంగా పేర్కొన్నారు. దేశ అభివృద్ధికి సాంకేతికత ఎంత ముఖ్యమో ఈ ప్రాజెక్ట్ స్పష్టంగా చూపిస్తుందని అన్నారు. భారత అంతరిక్ష సంస్థలతో పాటు ప్రైవేట్ రంగం కూడా ముందుకు రావడం దేశానికి మరింత బలం చేకూరుస్తోంది. భవిష్యత్తులో.. గెలాక్సీఐ సంస్థ ఈ వ్యవస్థను మరింత విస్తరించి 2030 నాటికి 10 ఉపగ్రహాల సమూహాన్ని ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీని ద్వారా భారతదేశం స్వంతంగా బలమైన భూ పరిశీలన వ్యవస్థను నిర్మించుకోవాలని భావిస్తోంది.

# 100 డాలర్లు దాటేసిన బ్యారెల్ ధర

- మన చమురు కంపెనీలకు రోజుకు రూ.1,000 కోట్ల నష్టం
- ఎంతోకాలం దీన్ని భరించలేవంటూ ఆర్బీఐ గవర్నర్ వార్నింగ్
- పెట్రోల్, డీజిల్ జాగ్రత్తగా వాడాలని ఇప్పటికే ప్రధాని సూచన
- ఇప్పటిదాకా భారాన్ని జనంపై మోపకుండా వచ్చిన కేంద్రం
- ధరలు పెరిగితే వాహనదారులకే కాదు.. అందరికీ ఇబ్బందే
- కూరగాయల నుంచి నిత్యావసరాల వరకూ అన్నీ పెరిగే అవకాశం
- కంపెనీల లాభాలు తగ్గుతాయి కనుక షేర్ మార్కెట్‌కూ కష్టాలే
- ద్రవ్యోల్బణం పెరిగి.. ఈఎంఐలు కూడా ఖరీదయ్యే అవకాశం
- సామాన్యులు జాగ్రత్తగా ప్లాన్ చేసుకోవాలంటున్న నిపుణులు




(రమణమూర్తి మంథా): ఇరాన్ యుద్ధం తాత్కాలికంగా ఆగినా.. హోర్మూజ్ జలసంధిలో మొదలైన చమురు సరఫరా సంక్షోభం ఇంకా మండుతూనే ఉంది. ఫలితం... అంతర్జాతీయంగా ముడి చమురు ధర బీభత్సంగా పెరుగుతోంది. బ్యారెల్ ధర 100 డాలర్లు దాటేసింది. ఈ ప్రభావం పెట్రోలు బంకులతో ఆగిపోదు. ప్రతి ఇంట్లోకీ చొరబడుతుంది. వాహనాలు లేనివారిక్కూడా కష్టాలు తప్పవు. ఎందుకంటే మనకు అవసరమైన ముడి చమురులో 85--90 శాతం దిగుమతుల ద్వారా వస్తున్నదే. ధర పెరగటం వల్ల దిగుమతుల బిల్లు పెరిగి.. మన డాలర్ల నిల్వలు తరిగిపోతున్నాయి. దీంతో డాలర్ విలువ మరింత పెరుగుతూ రూపాయి పతనమవుతోంది. ఇదో వలయం. దీనిలో చిక్కి విలవిల్లాడుతున్న దేశాన్ని కాస్త గాడిన పెట్టడానికి బంగారం కొన్నాళ్లు కొనవద్దని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, వర్క్‌ఫ్రమ్ హోమ్ చేయాలని ప్రధాని మోదీ సూచించారు. తనవంతుగా బంగారం కొనుగోళ్లను తగ్గించడానికి దిగుమతి సుంకాన్ని 6 నుంచి 15 శాతానికి పెంచేశారు. పెట్రో ధరలూ పెరగవచ్చున్న సంకేతాలున్నాయి. ఈ నేపథ్యంలోనే.. ముడిచమురు సామాన్యుల జీవితంలో ఎలాంటి మార్పులు తేబోతున్నదో వివరించేదే ఈ ప్రత్యేక కథనం..

## అన్నింటిపై ప్రభావం..

సామాన్యుడికి మొదట కనిపించేది పెట్రోల్, డీజిల్ ధరలు పెరగటమే!. నిజానికి సంక్షోభం మొదలయ్యాక ఇప్పటిదాకా కేంద్ర ప్రభుత్వం, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఈ భారాన్ని తామే మోస్తున్నాయి తప్ప జనంపై మోపలేదు. చమురు కంపెనీలు రోజుకు సుమారు రూ.1,000 కోట్ల నష్టాన్ని భరిస్తున్నట్లు కేంద్ర పెట్రోలియం మంత్రి హర్దీప్‌సింగ్ పూరీ చెప్పకనే చెప్పారు. ఇదే పరిస్థితి కొనసాగితే పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పదని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా చెప్పారు. అదే జరిగితే..

## అన్నిరకాల ప్రయాణ ఖర్చులు పెరుగుతాయి..


బైక్‌పై, కార్లపై ఆఫీసుకెళ్లేవారికి నెల ఖర్చు పెరుగుతుంది
ఆటో, క్యాబ్ చార్జీలు పెరుగుతాయి
బస్సు చార్జీలు కూడా పెరిగే అవకాశం ఉంటుంది
కూరగాయలు, నిత్యావసరాలు కూడా...

డీజిల్ ధర పెరిగితే రైతు ఖర్చు పెరుగుతుంది. ఎందుకంటే.. ట్రాక్టర్లు డీజిల్‌పైనే నడుస్తాయి. బోర్లు, నీటి పంపులు ఇంధనంపై ఆధారపడతాయి. ఎరువుల తయారీ ఖర్చు పెరుగుతుంది. రవాణా ఖర్చు భారీగా పెరుగుతుంది. దీంతో కూరగాయలు, ఇతర నిత్యావసరాల సరుకుల ధరలు పెరుగుతాయి. పాల ధరలు పెంచుతున్నట్లు ఇప్పటికే కొన్ని కంపెనీలు ప్రకటించాయి. రవాణా ఖర్చు పెరగటమనేది ప్రతి వస్తువు ధరనూ ప్రభావితం చేస్తుంది.

## ఎల్పీజీ, హోటల్ బిల్లులు కూడా పెరుగుతాయి

దేశానికి అవసరమైన ఎల్పీజీలో అత్యధిక భాగం దిగుమతుల ద్వారా వస్తున్నదే. సరఫరా ఇబ్బందుల వల్ల అంతర్జాతీయ గ్యాస్ ధరలు పెరిగాయి. దీంతో ఇప్పటికే కమర్షియల్ సిలిండర్ ధరలను కేంద్రం ఏకంగా 30 శాతానికి పైగా పెంచేసింది. ఇళ్లలో వాడే సాధారణ సిలిండర్లు ఇప్పటికీ ఏజెన్సీల నుంచి సకాలంలో సరఫరా కావటం లేదు. ఈ గ్యాస్ ఇబ్బందులతో.. ఇప్పటికే చాలా టిఫిన్ సెంటర్లతో సహా రెస్టారెంట్లు, హోటళ్లు ధరలను పెంచేశాయి. ఇళ్లలో వండి సరఫరా చేసే హోమ్ కిచెన్‌లు కూడా మెనూను తగ్గించేయడంతో పాటు ధరలను స్వల్పంగా పెంచి ఈ ఇబ్బందిని తట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి.

## విమాన టికెట్ల ధరలూ నింగిలోకి..



విమానాల్లో వాడే జెట్ ఫ్యూయల్ (ఏటీఎఫ్) కూడా క్రూడ్ ఆయిల్ నుంచే వస్తుంది. కాబట్టి విమాన కంపెనీలు తమపై పడ్డ భారాన్ని అంతిమంగా ప్రయాణికుడిపైనే వేస్తాయి. ఫలితంగా ట్రావెల్ ప్యాకేజీలు ఖరీదవుతాయి. టూరిజం రంగంపై ప్రభావం పడుతుంది. ఈ ప్రభావం వల్ల హోటల్ పరిశ్రమ కూడా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశాలుంటాయి. కొన్ని ఎయిర్‌లైన్స్ ఇప్పటికే తాము విమానాలు నడిపే రూట్లను తగ్గించేశాయి. ధరలనూ పెంచవచ్చున్న సంకేతాలిస్తున్నాయి.

## రూపాయి విలువ పడిపోతుంది

కేంద్ర ప్రభుత్వం చమురును డాలర్లలో కొంటుంది. క్రూడ్ ధర పెరిగితే ఎక్కువ డాలర్లు అవసరం అవుతాయి. అప్పుడు ఉన్న డాలర్లను (ఫారెక్స్ నిల్వలు) వెచ్చించటంతో పాటు కొత్త డాలర్లు కొనాల్సి ఉంటుంది. డాలర్‌ను కొంటూ ఉంటే దాని విలువ పెరిగిపోతూ.. మనం వెచ్చించే రూపాయి విలువ పడిపోతూ ఉంటుంది. ఇప్పుడు రూపాయి కనిష్ట స్థాయిలకు చేరటానికి ఇదే కారణం.

## ఈఎంఐలు పెరగొచ్చు!

ముడిచమురు వల్ల అన్ని ధరలూ పెరిగితే... ద్రవ్యోల్బణం పెరిగినట్లే. ద్రవ్యోల్బణం పెరుగుతున్నప్పుడు దాన్ని నియంత్రించడానికి రిజర్వు బ్యాంకు వడ్డీ రేట్లను తగ్గించకుండా జాగ్రత్తపడుతుంది. ఒకవేళ వడ్డీ రేట్లు పెంచితే తదనుగుణంగా హోమ్ లోన్ ఈఎంఐలు పెరిగే అవకాశం ఉంటుంది. పైపెచ్చు వ్యాపార రుణాలు ఖరీదవుతాయి. వినియోగం మందగిస్తుంది. ఇది మళ్లీ ఆర్థిక మందగమనానికి దారితీస్తుంది.

## స్టాక్ మార్కెట్ షేక్

చమురు ధరల కారణంగా సామాన్యులకు మాదిరిగానే కంపెనీలకూ ఖర్చులు పెరుగుతాయి. దీంతో లాభాలు తగ్గుతాయి. విదేశీ ఇన్వెస్టర్లు ఇక్కడ సరిగ్గా లాభాలుండవేమోనన్న భయాలతో పెట్టుబడుల్ని వెనక్కి తీసుకుంటారు. దీంతో షేర్లు పతనమవుతాయి. ఈ ఏడాది ఇప్పటికే విదేశీ ఇన్వెస్టర్లు రికార్డు స్థాయిలో పెట్టుబడుల్ని వెనక్కి తీసుకోవటం తెలిసిందే.

నోట్: పర్యాటక ప్రదేశాలు ఎక్కువగా ఉండటం, వాహనాల రద్దీ వంటి కారణాల వల్ల ఆయా రాష్ట్రాల్లో పెట్రోలు లేదా డీజిల్ వినియోగం ఎక్కువగా ఉంది. బిహార్ దేశంలోనే అత్యంత తక్కువగా పెట్రోలు (3 లీటర్లు), డీజిల్(6 లీటర్లు) వినియోగిస్తోంది.

## కంపెనీలకు తిప్పలు

చమురు ధరలు పెరిగితే ఎక్కువగా పెయింట్స్, సిమెంట్, కెమికల్స్, ఎయిర్‌లైన్స్, లాజిస్టిక్స్ రంగాలు దెబ్బతింటాయి. అయితే ఆయిల్ ఎక్స్‌ప్లోరేషన్ కంపెనీలు, కొన్ని ఎగుమతి సంస్థలు లాభపడే అవకాశం ఉంది. కాకపోతే ఇలా లాభపడే సంస్థలతో పోలిస్తే ఇబ్బందిపడే సంస్థలే ఎక్కువ.

## ప్రభుత్వానికి ఇబ్బందులు..

చమురు ధరలు పెరిగితే ప్రభుత్వానికి ఆప్షన్లు చాలా తక్కువ ఉంటాయి. అయితే ధరలు పెంచాలి..లేదంటే పన్నులు తగ్గించాలి. ఈ రెండూ కాదంటే చమురు కంపెనీల నష్టాల్ని తానే భరించాలి. ఈ మూడింట్లో ఏది చేసినా కష్టమే. ధరలు పెంచితే ప్రజల్లో వ్యతిరేకత పెరగవచ్చు. పన్నులు తగ్గించినా, కంపెనీల నష్టాలను తాను భరించినా తన ఆర్థిక పరిస్థితి దెబ్బతినవచ్చు.

## ఉపశమనం కలిగిస్తున్న అంశాలివే...

ఇరాన్ యుద్ధం కారణంగా హోర్మూజ్ జలసంధి ద్వారా సరఫరా ఆగిపోయింది. దీంతో భారత్ రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేస్తోంది. ఇది కొంత ఉపశమనం ఇస్తోంది.

మన దేశం ప్రపంచంలోని అతిపెద్ద రిఫైనింగ్ దేశాల్లో ఒకటి. అందుకే సరఫరా నిర్వహణలో కొంత వెసులుబాటు ఉంది.

ప్రస్తుతానికి మన దేశానికున్న ఫారెక్స్ నిల్వలు రక్షణ కవచంలా పనిచేస్తున్నాయి.

## సామాన్యులు చేయాల్సిందేంటి?

అవసరం లేని ప్రయాణాలు తగ్గించుకోవాలి
కుటుంబ బడ్జెట్‌ను ముందే ప్లాన్ చేసుకోవాలి
ఈఎంఐల విషయంలో జాగ్రత్తగా ఉండాలి
సిప్‌లు, బంగారం, డిఫెన్సివ్ పెట్టుబడులపై దృష్టి పెట్టాలి
పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో పెట్టుకుని ఖర్చులు నియంత్రించుకోవాలి

# టెలికాం ఫిర్యాదుల పరిష్కారానికి కొత్త నిబంధనలు

**4వ సవరణ, నియమ నిబంధనల ముసాయిదా విడుదల చేసిన ట్రాయ్**
**గతంలో ఐవీఆర్ కాల్స్ ద్వారా ఫిర్యాదులు, పరిష్కారంకు జాప్యం**
**చాట్‌బాట్‌లు, యాప్‌ల ద్వారా ఇక వేగవంతమైన పరిష్కారం**




న్యూఢిల్లీ: ఫోన్ కాల్స్ డ్రాప్ అవుతున్నాయా? డేటా స్పీడ్ రావడం లేదా? బిల్లుల్లో తప్పులున్నాయా? ఇకపై ఇలాంటి టెలికాం ఫిర్యాదుల పరిష్కారం కోసం గంటల తరబడి కస్టమర్ కేర్ ప్రతినిధి కోసం వేచి చూడాల్సిన అవసరం లేదు. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ప్రతిపాదించిన 'టెలికాం వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార (నాల్గవ సవరణ) నిబంధనలు--2026' వినియోగదారుడికి మరింత ఉపశమనం ఇవ్వనున్నాయి. ఇందుకు సంబంధించిన నిబంధనలను విడుదల చేసినట్లు గురువారం కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ ప్రకటనలో తెలిపింది.

## గతంలో నిమిషాల కొద్దీ వెయిటింగ్

నెట్‌వర్క్ సమస్యలు, డేటా సమస్యల పరిష్కారం కోసం గతంలో ఫిర్యాదు చేయాలంటే కేవలం కాల్ సెంటర్‌కు ఫోన్ చేయడం లేదా ఎస్ఎంఎస్ పంపడం మాత్రమే ప్రధాన మార్గాలుగా ఉండేవి. ఫిర్యాదు చేసిన తర్వాత దాని పరిస్థితి ఏమిటో తెలుసుకోవడానికి కస్టమర్ కేర్‌కు మళ్లీ మళ్లీ ఫోన్ చేయాల్సిన అవసరం ఉండేది. ఓ పక్క పరిష్కారం కాకపోవడం, మరోపక్క ఫిర్యాదు నమోదు అయ్యిందో లేదో తెలుసుకునేందుకే గంటల కొద్దీ ఐవీఆర్ కాల్‌లో వెయిట్ చేయాల్సి వచ్చేది. చేసిన ఫిర్యాదు ఎన్ని రోజులకు పరిష్కారం అవుతుందో తెలియని పరిస్థితులు ఉండేవి.

## కొత్త నిబంధనలు ఇలా

కొత్త నిబంధనల ప్రకారం.. ప్రతి టెలికాం కంపెనీ తప్పనిసరిగా తమ మొబైల్ యాప్, అధికారిక వెబ్‌సైట్, ఏఐ ఆధారిత చాట్‌బాట్‌ల ద్వారా ఫిర్యాదులను స్వీకరించాలి. వినియోగదారుడు ఏ మాధ్యమం ద్వారా ఫిర్యాదు చేసినా, దానికి ఒకే విధమైన 'యూనిక్ ఫిర్యాదు నెంబర్‌ను కేటాయించాలి. రియల్ టైమ్ ట్రాకింగ్ ద్వారా మనం చేసిన ఫిర్యాదు ఏ దశలో ఉందో తెలుసుకోవచ్చు. కస్టమర్ కేర్‌కు మళ్లీ ఫోన్ చేయాల్సిన అవసరం లేకుండా.. ఆన్--లైన్ పోర్టల్ లేదా యాప్ ద్వారా ఫిర్యాదు ఏ దశలో ఉంది, ఎవరు పర్యవేక్షిస్తున్నారు, ఎప్పటిలోపు పరిష్కారం అవుతుంది అనేది లైవ్ స్టేటస్ ద్వారా చూసుకోవచ్చు.

## పరిష్కార ప్రక్రియ మరింత పటిష్టం

ముసాయిదా నిబంధనల ప్రకారం పరిష్కార ప్రక్రియను మరింత పటిష్టం చేశారు. మొదటి దశలో.. వినియోగదారుడు చేసిన ఫిర్యాదును నిర్ణీత గడువులోపు పరిష్కరించాలి. ఒకవేళ ఇక్కడ పరిష్కారం లభించకపోయినా లేదా కంపెనీ ఇచ?చన సమాధానం నచ్చకపోయినా వెంటనే తదుపరి దశకు వెళ్లవచ్చు. ఇక రెండవ దశలో.. అప్పీలేట్ అథారిటీ వద్ద అప్పీల్ చేసుకునే విధానాన్ని ఇప్పుడు మరింత సులభతరం చేశారు. వినియోగదారులకు స్పష్టతనిచ్చేలా, ఎటువంటి గందరగోళం లేకుండా అప్పీల్ ఫారమ్‌లను డిజిటల్‌గా అందుబాటులో ఉంచుతారు.

## ఆటోమేటెడ్ అలర్ట్స్ -- రిమైండర్స్

ఫిర్యాదు నమోదు కాగానే వినియోగదారుడికి ఎస్ఎంఎస్ లేదా ఈమెయిల్ ద్వారా నిర్ధారణ సందేశం రావడంతో పాటు, పరిష్కార గడువు ముగిసేలోపు కంపెనీ ప్రతినిధులు వినియోగదారుడిని సంప్రదించేలా ఆటోమేటెడ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని ట్రాయ్ సూచించింది. జవాబుదారీతనంలో భాగంగా.. ఫిర్యాదుల పరిష్కారంలో విఫలమైనా లేదా నిబంధనలు ఉల్లంఘించినా టెలికాం ఆపరేటర్లపై కఠిన చర్యలు తీసుకునేలా ట్రాయ్ ఈ సవరణలో నిబంధనలను పొందుపరిచింది. కంపెనీలు తమ వద్ద నమోదైన ఫిర్యాదులు, పరిష్కరించిన కేసులు, పెండింగ్‌లో ఉన్న వాటిపై త్రైమాసిక నివేదికలను బహిరంగపరచాల్సి ఉంటుంది.

## చందానగర్‌లో ప్రకృతి సోయగాలకు నిలువెత్తు నిదర్శనం

## టెర్రస్ గార్డెన్‌లో అరుదైన మే పుష్పాల సందడి

-పచ్చదన పరిరక్షణకు ఆదర్శంగా నిలుస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు..పార్ నంది శ్రీకాంత్




శేరిలింగంపల్లి, మే 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందానగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పార్ నంది శ్రీకాంత్ తన నివాసంలో ఏర్పాటు చేసిన టెర్రస్ గార్డెన్‌తో ప్రకృతి ప్రేమికుల ప్రశంసలు అందుకుంటున్నారు. వేసవి కాలమైన మే నెలలో అరుదైన పుష్పాలను పెంచుతూ పచ్చదనాన్ని పరిరక్షించే దిశగా ఆయన చేస్తున్న కృషి స్థానికులకు ఆకట్టుకుంటోంది. తన ఇంటి టెర్రస్‌పై ప్రత్యేక శ్రద్ధతో వివిధ రకాల అరుదైన పూల మొక్కలను పెంచుతూ ప్రకృతి సోయగాలను అందంగా మలిచారు. రంగురంగుల పుష్పాలు వికసిస్తూ టెర్రస్ మొత్తం ఒక చిన్న ఉద్యానవనంలా కనిపిస్తోంది. వేసవి తీవ్రత మధ్య కూడా పూల మొక్కలను సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణపై తనకున్న ఆసక్తిని ఆయన చాటుతున్నారు. ప్రస్తుతం పట్టణ ప్రాంతాలలో పచ్చదనం తగ్గిపోతున్న తరుణంలో టెర్రస్ గార్డెనింగ్ ద్వారా ప్రకృతిని ఇంటికే తీసుకురావచ్చని పార్ నంది శ్రీకాంత్ నిరూపిస్తున్నారు. ఇంటి అవసరాలకు అనుగుణంగా మొక్కలు పెంచుకోవడం వల్ల వాతావరణం ఆహ్లాదకరంగా మారడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. స్థానిక ప్రజలు, యువత కూడా ఆయన టెర్రస్ గార్డెన్‌ను సందర్శించి మొక్కల సంరక్షణపై అవగాహన పొందుతున్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఇంట్లో కనీసం కొన్ని మొక్కలైనా పెంచాలని ఆయన సూచించారు. పుష్పాల అందాలు, పచ్చని వాతావరణం చూసిన స్థానికులు పార్ నంది శ్రీకాంత్‌ను అభినందిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

## వైరా పోలీస్ స్టేషన్ ఖమ్మం...



లోకల్ గైడ్" ఖమ్మం64 లక్షల విలువ చేసే 128 కేజీల గంజాయి పట్టుకున్న వైరా పోలీసులు...ఒడిశా నుండి తమిళనాడుకు గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు...ఈ అక్రమ రవాణాకు సంబంధించి ముగ్గురు అంతర్రాష్ట్ర నిందుతులు అరెస్టు..మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన వైరా ఏసీపీ సారంగపాణి...శుక్రవారం వైరా ఎస్ఐ రామారావు తన సిబ్బందితో కలిసి వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామం వద్ద అంజనేయస్వామి దేవాలయం సమీపంలో వాహన తనిఖీలు నిర్వహించేందుకు వెళుతుండగా, రోడ్డుపక్కన ఐదు గోనె సంచులతో అనుమానాస్పదంగా నిలబడి ఉన్న ముగ్గురు వ్యక్తులను గుర్తించారు.వారిని తనిఖీ చేయగా, ఐదు గోనె సంచులలో మొత్తం 60 ప్యాకెట్లలో సుమారు 64 లక్షల రూపాయల విలువ చేసే 128 కిలోల ఎండు గంజాయిని ఒరిస్సా లోని మల్కనగిరి ప్రాంతం నుండి తమిళనాడు కు అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి గంజాయిని స్వాధీనం చేసుకొని, ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు.

### అరెస్టు చేసిన నిందితులు:

మనుయాల్ బోత్రా (22 సం॥లు), రాబా కాలనీ, దొరగూడ పంచాయతీ, చిత్రకొండ బ్లాక్, మల్కాంగిరి జిల్లా, ఒడిశా.చిటికల సన్యాసినాయుడు (25 సం॥లు), నాతవరం మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్.లక్ష్మణ్ కిలో (24 సం॥లు), కమర్గూడ, బోడపాద్దూర్, చిత్రకొండ పోలీస్ స్టేషన్ పరిధి, మల్కాంగిరి జిల్లా, ఒడిశా.పోలీసుల హెచ్చరిక: సమాజాన్ని నాశనం చేస్తున్న మాదకద్రవ్యాల వ్యాపారం, రవాణా, వినియోగం వంటి అక్రమ కార్యకలాపాలపై ఖమ్మం కమిషనరేట్ పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తారు. యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ప్రజలను కోరుతున్నారు."డ్రగ్స్‌కు దూరంగా ఉండండి -- భవిష్యత్తును కాపాడుకోండి" అని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అనాథ బాలికలకు పాలిటెక్నిక్‌లో ఉచిత ప్రవేశాలు

భూపాలపల్లి (లోకల్ గైడ్ ప్రతినిధి)జయశంకర్ భూపాలపల్లి, జిల్లాలోని అనాథ మరియు పాక్షిక అనాథ బాలికలకు ఒక గొప్ప అవకాశం లభించింది. హైదరాబాద్‌లోని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న దుర్గాబాయి దేశ్‌ముఖ్ బాలికల పాలిటెక్నిక్ కళాశాలలో 2026-2027 విద్యా సంవత్సరానికి గాను ఉచిత ప్రవేశాలు కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశాలకు ఎలాంటి ప్రవేశ పరీక్ష ఉండదు. పదవ తరగతి పూర్తి చేసిన అనాథ మరియు పాక్షిక అనాథ బాలికలు అర్హులు. ఈ నెల 22వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి.దరఖాస్తు చేసుకునే విద్యార్థినులు కింది పత్రాల నకళ్లను జత చేయాల్సి ఉంటుంది: పదవ తరగతి మార్కుల జాబితా మరియు,బదిలీ సర్టిఫికెట్ (టి సి ) మరియు స్టడీ సర్టిఫికెట్ కులం ఆదాయం మరియు నివాస ధృవీకరణ పత్రాలు మరియు అనాథ బాలికలైతే తల్లిదండ్రుల మరణ ధృవీకరణ పత్రాలుపూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 22వ తేదీ లోపు కలెక్టరేట్‌లోని మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం (బాల రక్ష భవన్) నందు అందజేయాలి. అని అనాథ బాలికల ఉన్నత విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ఈ ప్రత్యేక చొరవ తీసుకుందని కలెక్టర్ పేర్కొన్నారు.పూర్తి వివరాల కోసం 9948152061 ఫోన్ నంబర్‌లో కానీ, లేదా కలెక్టరేట్‌లోని జిల్లా బాలల పరిరక్షణ విభాగం కార్యాలయంలో నేరుగా సంప్రదించవచ్చు.అని తెలిపారు.

## డిగ్రీ కళాశాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా:

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు

ఘనంగా గ్రంథాలయ పుస్తక ప్రదర్శనహాజరైన ముఖ్య అతిథి కోట రాజబాబు



భూపాలపల్లి (లోకల్ గైడ్ ప్రతినిది)జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలుస్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాల సందర్భంగా ఐదవ రోజు గ్రంథాలయ పుస్తక ప్రదర్శనా కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల లైబ్రరీ కన్వీనర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పోరిక రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ.. గ్రంథాలయాలు జ్ఞానానికి నిధులని, సమాజానికి వెలుగునిచ్చే దీపాలని కొనియాడారు. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సమాచార సేకరణ కోసం పుస్తకాలు, వార్తాపత్రికలు, జర్నల్స్ చదివే అలవాటు చేసుకోవాలని కోరారు. మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే సంకల్పంతో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక కృషి చేసి ఈ ప్రాంతానికి ఇంటర్మీడియట్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలలను తీసుకువచ్చారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కళాశాల గ్రంథాలయానికి అవసరమైన అకాడమిక్ పుస్తకాలతో పాటు, పోటీ పరీక్షలకు ఉపయోగపడే మెటీరియల్‌ను కూడా అందజేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే కళాశాలలో ఉన్న ఇతర సమస్యలను మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయ్ కుమార్ మాట్లాడుతూ.. "చిరిగిన చొక్కా అయినా తొడుక్కో, కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో" అనే కందుకూరి వీరేశలింగం పంతులు సూక్తిని గుర్తు చేస్తూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గ్రంథాలయాల పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. కళాశాల గ్రంథాలయంలో పుస్తకాల కొరత ఉన్న నేపథ్యంలో, చైర్మన్ కోట రాజబాబు స్పందించి పుస్తకాలు అందజేస్తానని ప్రకటించడం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు.అనంతరం కళాశాల సిబ్బంది చైర్మన్ కోట రాజబాబును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గుడాల శ్రీనివాస్, జువ్వజీ తిరుపతి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, వివిధ విభాగాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యత

బాల్య వివాహాలతో జరిగే ఇబ్బందులపై అవగాహన కల్పించాలి

బాల కార్మిక వ్యవస్థ ఉండవద్దు

బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి

బాలల హక్కుల పరిరక్షణపై రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సర్పంచులు, మున్సిపల్ వార్డ్ సభ్యులు, అంగన్వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమం

పాల్గొన్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే





రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ:బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యతని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. స్త్రీ, మహిళా, శిశు, వృద్ధుల, దివ్యాంగుల, ట్రాన్స్ జెండర్స్ ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో బాలల హక్కుల పరిరక్షణపై రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సర్పంచులు, మున్సిపల్ వార్డ్ సభ్యులు, అంగన్వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు వచన్ కుమార్ రెడ్డి, బండి అపర్ణ, మర్రిపల్లి చందన, గోగుల సరిత, వందన గౌడ్, ప్రేమలత అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లల రక్షణ.. సమాజం బాధ్యత టోల్ ఫ్రీ నంబర్లతో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కిశోర బాలికలకు శిక్షణ ఇచ్చేందుకు కుట్టు మిషన్ అందజేశారు.బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డుల్లో బాలల హక్కుల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని, బాల్య వివాహాలతో కలిగే ఇబ్బందులపై అవగాహన కల్పించాలని, బాల్య వివాహాలు అడ్డుకోవాలని సూచించారు. పాఠశాలల్లో డ్రాప్ ఔట్లు ఉండవద్దని, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో సౌకర్యాలపై వివరించి.. ప్రవేశం కల్పించాలని ఆదేశించారు. బాల కార్మిక వ్యవస్థ ఉండవద్దని స్పష్టం చేశారు.గ్రామ పంచాయతీ అభివృద్ధితోపాటు ప్రతి నెలా సమావేశం ఏర్పాటు చేసి.. బాలల స్థితిగతులు, ఇబ్బందులు గుర్తించాలని సూచించారు. 1098 హెల్ప్ లైన్ వినియోగించుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. పిల్లలకు వ్యాక్సిన్లు ఇప్పించాలని సూచించారు. బాలలే దేశ భవిష్యత్ అని, అందరి సహకారంతోనే ప్రతి సామాజిక రుగ్మతలోని నిర్మూలించవచ్చని పేర్కొన్నారు. మగ, ఆడపిల్లల ఇద్దరం సమానమని స్పష్టం చేశారు. ప్రతి వివాహం నమోదు కావాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో సౌకర్యాలపై వివరించాలని తెలిపారు. ఆరు ఏండ్లలోపు పిల్లలు చేర్పించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. బాల బాలికలకు అవగాహన కల్పించాలని, చదువుతోనే సామాజిక. ఆర్థిక మార్పు సాధ్యమని తెలిపారు.ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ..18 ఏండ్ల లోపు బాల, బాలికలను కమిటీలు సంరక్షించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని తెలిపారు. జిల్లాలో 100కు పైగా అంగన్వాడీ ల భవనాలు నిర్మిస్తున్నామని వెల్లడించారు. ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. బాలలపై వేధింపులు, బాల్య వివాహాలు నిరోధించాలని ఆదేశించారు. సర్పంచులు అంగన్వాడి కేంద్రాలు, స్కూల్స్ లో సందర్శించాలని సూచించారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమంతోపాటు చిన్నారులు హక్కుల రక్షణకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బాల్య వివాహాలు నిరోధానికి ప్రభుత్వ అనేక పథకాలు అమలు చేస్తుందని వివరించారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు రానున్నాయని, గ్రామాల్లోపిల్లల స్కూల్స్ నుంచి డ్రాప్ ఔట్ కావద్దని తెలిపారు.విద్యపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలు పెంచిందని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. ప్రతి గ్రామంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, సర్పంచులు, కార్యదర్శులు బాలల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు వేగంగా ధాన్యం కొనుగోళు జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేగంగా కొనుగోలు చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొంటామని స్పష్టం చేశారు. ధాన్యం తరలింపునకు లారీలు, ట్రాక్టర్లు, వ్యాన్లు అందుబాటులో పెట్టామని, ఇప్పటి వరకు 40 శాతానికి పైగా కొనుగోలు చేశామని తెలిపారు. జిల్లాలో కార్మిక... ధార్మిక క్షేత్రం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, జిల్లాలో రూ.1000 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డ్ ల్లో బాలల హక్కుల కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. చట్ట ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని తెలిపారు. అనాథలకు ప్రభుత్వం ప్రతి నెలా మిషన్ వాత్సల్య కింద ప్రతి నెలా రూ.4000 సహాయం అందిస్తుందని, జిల్లాలో 117 మంది పిల్లలకు ప్రతి నెలా పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఇంకా ఎవరైనా ఉంటే తమ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో సమాచారం ఇవ్వాలని సూచించారు. పిల్లలను దత్తత కూడా చట్ట ప్రకారం తీసుకోవాలని, ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం ఇస్తున్నారా లేదా పరిశీలించాలని, ప్రతి వారంలో ఒక రోజు పంచాయతీ కార్యదర్శి పిల్లలతో కలిసి భోజనం చేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ బాలల హక్కుల పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.. బాలల హక్కుల పరిరక్షణ కోసం పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్మిక శాఖ అధికారులతో కలిసి ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించి.. బాల కార్మికులకు విముక్తి కల్పించామని తెలిపారు. షి టీమ్ లు ఏర్పాటు చేసి.. మహిళల భద్రతకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూపారెడ్డి, రాములు నాయక్, రాజు, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, సిరిసిల్ల ఆర్డీఓ రాజేందర్ రెడ్డి, డీఎస్పీ నాగేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాల కింద రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవం



రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ:విద్యార్థులందరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. లిప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు విద్యా వారోత్సవాల కింద రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా జయ జయహే తెలంగాణ



పాటను వినిపించారు. లైబ్రరీ లో చదివి ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తకాలను పరిశీలించారు. పాఠశాలల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక పుస్తక ప్రదర్శన, మానసిక ఉల్లాసానికి అందుబాటులో ఉంచిన వివిధ ఆటల పరికరాలను పరిశీలించి.. విద్యార్థులు ఈ పుస్తకాలు, ఆటల పరికరాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. పోలీస్, రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు.మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు. కోడి గుడ్లు, బాలామృతం, ఇక్రిశాట్ వారి సూచనల మేరకు రూపొందించిన స్నాక్స్, పాలు పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చాలా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. లైబ్రరీ అనేది చదువుకునేందుకు మంచి అవకాశమని, మిగతా వారితో పోటీ పడే స్ఫూర్తి పొందుతారని పేర్కొన్నారు. తాను కూడా లైబ్రరీలో చదివానని గుర్తు చేశారు. పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులు వార్త పత్రికలు చదవాలని సూచించారు. దీంతో అన్ని విషయాలపై అవగాహన వస్తుందని వివరించారు. సమయం చాలా విలువైందని, సోషల్ మీడియా కు దూరంగా ఉంటూ లక్ష్య సాధన పై దృష్టి సారించాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని, ప్రతి సబ్జెక్ట్ కు నిర్ణీత గడువు పెట్టుకొని చదవాలని తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న వారు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. ఏదైనా కొలువు సాధించాలని ఆకాంక్షించారు. స్కూల్ వెళ్ళే విద్యార్థులు లైబ్రరీకి వచ్చేలా వివరించాలని పేర్కొన్నారు. వచ్చే వారం యూత్ అండ్ పర్యాటక శాఖ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ప్రత్యేక వాకథాన్, జాబ్ మేళా నిర్వహించ నున్నామని వెల్లడించారు. యువత పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపు నిచ్చారు.కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో పరిశీలనజిల్లా కేంద్ర గ్రంథాలయంలో టాస్క్ ఆద్వర్యంలో కొనసాగుతున్న కంప్యూటర్ శిక్షణ తరగతులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులు వస్తున్నారు? ఏ ఏ అంశాలు నేర్చుకుంటున్నారో ఆరా తీశారు. తరగతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కృషితో గ్రంథాలయాలను అభివృద్ధి బాటలో తీసుకు వెళుతున్నామని తెలిపారు. గ్రంథాలయంలో చదువుకొని దాదాపు 150 మంది వరకు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని వెల్లడించారు. చాలా గ్రామాల్లో పబ్లిక్ రీడింగ్ రూమ్ లను ఏర్పాటు చేసి గ్రామీణ పాఠకులకు గ్రంథాలయాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# బండి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలి

-పి.వై.ఎల్. రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వి. రాకేష్ డిమాండ్

-అమాత్యుల పిల్లలకు ఒక చట్టం.. సామాన్యులకు ఒక చట్టమా?

-కేంద్ర మంత్రివర్గం నుండి బండి సంజయ్ ను భర్తరఫ్ చేయాలి




ఖమ్మం జిల్లా, ?కామేపల్లి : లోకల్ గైడ్, మే 15 : మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన కేంద్ర మంత్రి కుమారుడు బండి భగీరథను తక్షణమే అరెస్ట్ చేసి, పోక్సో కేసు నమోదు చేయాలని ప్రగతిశీల యువజన సంఘం (పీ వై ఎల్ ) రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వి. రాకేష్ డిమాండ్ చేశారు. ఈ రోజు కామేపల్లి మండల కేంద్రంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్, పీ వై ఎల్,పీ ఓ డబ్ల్యు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి, దిష్టిబొమ్మను దహనం చేశారు.?ఈ సందర్భంగా ఎన్.వి. రాకేష్ మాట్లాడుతూ.. దేశంలో చట్టం అందరికీ సమానంగా ఉండాలని, కేంద్ర మంత్రి కొడుకైనంత మాత్రాన విచారణ పేరుతో కాలయాపన చేస్తూ కేసును నీరు కార్చడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తండ్రి అధికార హోదాను అడ్డుపెట్టుకుని తప్పు చేసిన వారిని వెనకేసుకురావడం దుర్మార్గమన్నారు.?రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిందితుడిని వెంటనే జైలుకు పంపాలని, బాధితురాలికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు సోని, రమాదేవి త్రివేణి సుభద్ర పాషా తదితరులు పాల్గొన్నారు.

# 2027 నాటికి కుష్టు వ్యాధి నిర్మూలనే లక్ష్యం

ప్రజల్లో అవగాహన పెంచి ముందస్తు గుర్తింపుతో చికిత్స అందించాలి : వైద్యాధికారులు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మే 15:సిద్దిపేట జిల్లాలో కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమాల అమలుపై రాష్ట్ర కుష్టు వ్యాధి పరిశీలకులు డాక్టర్ రాజు ఆధ్వర్యంలో గురువారం సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని చిన్నగూడూరు, కొమురవెల్లి, నాసర్‌పుర పట్టణ




ఆరోగ్య కేంద్రాల్లో కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమాల పనితీరును పరిశీలించి ఆరోగ్య సిబ్బందితో సమీక్ష సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రాల రికార్డులను పరిశీలించిన అధికారులు, కుష్టు వ్యాధి నిర్మూలన దిశగా తీసుకోవాల్సిన ముందస్తు ప్రణాళికలపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి, వ్యాధి లక్షణాలను ముందుగానే గుర్తించి చికిత్స అందించాలని సూచించారు.అనంతరం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ధనరాజ్ అధ్యక్షతన వైద్యాధికారులు, పర్యవేక్షకులకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర కుష్టు వ్యాధి పరిశీలకులు మాట్లాడుతూ, 2027 నాటికి కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఆరోగ్య సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా వైద్యాధికారి డాక్టర్ ధనరాజ్ మాట్లాడుతూ, కుష్టు వ్యాధి శాపం కాదని, ఇది సాధారణ చర్మ వ్యాధిలాంటిదేనని తెలిపారు. ముందస్తుగా లక్షణాలను గుర్తించి క్షేత్రస్థాయిలో సరైన చికిత్స అందిస్తే ఈ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని పేర్కొన్నారు. ఆరోగ్య సిబ్బంది ప్రజల్లో అవగాహన పెంచి కుష్టు వ్యాధి రహిత జిల్లాగా సిద్దిపేటను తీర్చిదిద్దాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుష్టు వ్యాధి పరిశీలకుల బృందం సభ్యులు సకలరెడ్డి, వెంకటేశ్వరచారి, సురేందర్, జిల్లా కార్యక్రమ అధికారులు డాక్టర్ నిర్మలారెడ్డి, డాక్టర్ వినోద్, డాక్టర్ దీప్తి ప్రియాంక, డాక్టర్ శ్రీకాంత్ యాదవ్, జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారి లక్ష్మణ్, జయాకర్, జయమ్మ, రవీందర్, జిల్లా విస్తరణ మరియు మాధ్యమ అధికారి నవీన్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు అండగా మిడ్జిల్ మండల పాత్రికేయ సంఘం

టీఎన్జీవో తాలూకా అధ్యక్షుడు తిరుపతయ్య ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమం



మిడ్జిల్ :మే 15(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మానవతా దృక్పథంతో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీఎన్జీవో తాలూకా అధ్యక్షుడు తిరుపతయ్య ఆధ్వర్యంలో మిడ్జిల్ మండల పాత్రికేయ సంఘం నాయకులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి పరామర్శించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రోగులకు ధైర్యం చెప్పడం, వారికి అవసరమైన సహాయం అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. సమాజ సేవలో పాత్రికేయులు ఎప్పుడూ ముందుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మీర్జా రాఘవేందర్ రెడ్డి, రాజేష్ కుమార్, మహేష్ కుమార్, శ్రీనివాసులు, పరంజ్యోతి, బాలనారాయణ, నరసింహ, నిరంజన్, వరుణ్ రాజ్, మల్లేష్, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో ప్రజలపై పెనుభారం

ధరలు వెంటనే తగ్గించాలి.. లేకుంటే ఆందోళనలు తప్పవు : బీఆర్ఎస్ నాయకులు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మే 15:పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు రూ.3 చొప్పున పెంచడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రజలపై పెట్రోల్ బాంబు వేసినట్టేనని సిద్దిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల సాయిరాం, నంగునూరు మాజీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి విమర్శించారు.ప్రస్తుత పరిస్థితుల్లో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరుగుతున్నాయని, ప్రజలపై భారం రోజురోజుకూ అధికమవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు రాష్ట్ర ప్రజలపై భారం తగ్గించే దిశగా రాష్ట్ర పన్నులను తగ్గించాలని డిమాండ్ చేశారు.ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు ధరలు పెంచబోమని చెప్పిన కేంద్ర ప్రభుత్వం, ఎన్నికలు పూర్తయ్యాక వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం ప్రజలను మోసం చేయడమేనని ఆరోపించారు. పశ్చిమ ఆసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితులను సాకుగా చూపుతూ చమురు కంపెనీలకు లాభాలు చేకూర్చేందుకు ప్రజలపై అదనపు భారం మోపుతున్నారని మండిపడ్డారు.పెట్రోల్, డీజిల్ ధరల పెంపు ప్రభావం రైతులు, చిన్న వ్యాపారులు, కార్మికులు సహా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా పడుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ పనులు, రవాణా ఖర్చులు, నిత్యావసర వస్తువుల ధరలపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుందని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కీసర పాపయ్య, పరశురాములు గౌడ్, కర్ణకంటి వేణు తదితరులు పాల్గొన్నారు.

# బండి సాయి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలి

## .....సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డిమాండ్

## అశ్వారావుపేట బస్టాండ్ సెంటర్లో ప్రజా సంఘాల భారీ నిరసన

కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్




అశ్వారావుపేట, లోకల్ గైడ్ :లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కొంటూ పరారీలో ఉన్న బండి సాయి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మరియు దాని అనుబంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం అశ్వారావుపేట మండల కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో ప్రజా సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వ్యతిరేకంగా భారీగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.?కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలి: గోకినపల్లి ప్రభాకర్ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడైన సాయి భగీరథ ఒక అమ్మాయిని మాయమాటలతో లొంగదీసుకొని, అత్యాచారానికి ఒడిగట్టడం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. తప్పు చేసిన నిందితుడిని రక్షించడమే కాకుండా, బాధితురాలైన అమ్మాయిపైనే తిరిగి కేసు బనాయించడం సభ్య సమాజానికి సిగ్గుచేటని ఆయన తీవ్రంగా విమర్శించారు. కేంద్ర మంత్రి పదవిని అడ్డం పెట్టుకొని కేసును పక్కదారి పట్టిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను వెంటనే కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సాయి భగీరథపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ అనుబంధ సంఘాలైన:ప్రగతిశీల మహిళా సంఘం, ?అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం, అఖిలభారత ఐక్య రైతు సంఘం, ?ప్రగతిశీల ఆటో వర్కర్స్ యూనియన్, ?ప్రగతిశీల యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. నిందితుడిని అరెస్ట్ చేసే వరకు తమ పోరాటం ఆగేది లేదని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ భారీ నిరసన కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, పి వై ఎల్ మండల కార్యదర్శి కుంజా అర్జున్, నాయకులు సున్న మునేష్, పి ఓ డబ్ల్యు మండల కార్యదర్శి కంగాల భూలక్ష్మి, ప్రజా సంఘాల మండల నాయకులు తుర్రం జానకి, జెడ్డి అజిత, ముయిబోయిన మౌనిక, అఖిలభారత ఐక్య రైతు సంఘం నాయకుడు సున్నం రామారావు, టి యు సి ఐ నాయకులు జుజ్జురి శీను, నార్లపాటి చిలకరావు తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన

# 36 మందికి భారీ జరిమానాలు

ఒకరికి ఐదు రోజుల జైలు శిక్ష -- డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన 12 మందికి రూ.60 వేల జరిమానా



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మే 15:సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 36 మంది వ్యక్తులను పట్టుకుని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం వారికి మొత్తం రూ.3,67,000 జరిమానా విధించింది. అదేవిధంగా ఒకరికి ఐదు రోజుల జైలు శిక్ష కూడా విధించినట్లు సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి ఇటీవల పట్టణంలోని పలు ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 36 మందిని గుర్తించి బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు నిర్వహించగా వారు మద్యం సేవించినట్లు నిర్ధారణ అయింది. అనంతరం వారిని సిద్దిపేట ప్రత్యేక ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి కాంతారావు ఎదుట హాజరుపరచగా విచారణ అనంతరం జరిమానాలు విధించారు.అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 12 మందికి రూ.60,000 జరిమానా విధించినట్లు తెలిపారు.జైలు శిక్ష విధించబడిన వ్యక్తిగా ఆలేటి బాబు, తండ్రి దుర్గయ్య, వృత్తి లాండ్రీ, నివాసం వెల్కటూరు గ్రామం, సిద్దిపేట జిల్లా వ్యక్తికి రూ.10,500 జరిమానాతో పాటు ఐదు రోజుల జైలు శిక్ష విధించినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల డ్రైవర్లతో పాటు ఇతర వాహనదారుల ప్రాణాలకు కూడా ప్రమాదమని హెచ్చరించారు. కోర్టులు కఠినంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపకుండా జాగ్రత్త పడాలని సూచించారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే ఒక్కొక్కరికి రూ.5,000 జరిమానా విధిస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగానే ట్రాఫిక్ పోలీసులు నిరంతరం తనిఖీలు కొనసాగిస్తారని పేర్కొన్నారు.

# ధాన్యం దిగుమతిలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోండి

ఎక్కువ మంది హమాలీలతో షిఫ్ట్‌ల వారీగా పని చేయాలి : జిల్లా కలెక్టర్ కె. హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మే 15:మిల్లులకు చేరుతున్న ధాన్యం దిగుమతిలో ఎలాంటి జాప్యం జరగకుండా ఎక్కువ మంది హమాలీలను సమకూర్చుకుని షిఫ్ట్‌ల వారీగా పని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి మిల్లర్ యజమానులను ఆదేశించారు.శుక్రవారం దుబ్బాక మండలం హబ్సిపూర్ గ్రామంలోని లలిత పరమేశ్వర ఇండస్ట్రీస్, అక్బర్‌పేట-భూంపల్లి మండలం మోతే గ్రామంలోని భారతి ఇండస్ట్రీస్, మంజునాథ ఇండస్ట్రీస్, దౌల్తాబాద్ మండలం ముత్యంపేట గ్రామంలోని స్వాతి ఇండస్ట్రీస్, రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలోని శివసాయి బాలాజీ ఇండస్ట్రీస్‌లలో ధాన్యం దిగుమతి ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగాలంటే కొనుగోలు కేంద్రాల నుంచి లారీలు, ట్రాక్టర్ల ద్వారా మిల్లులకు చేరుతున్న ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని సూచించారు. దిగుమతిలో ఆలస్యం జరగకుండా తగిన సంఖ్యలో హమాలీలను అందుబాటులో ఉంచి షిఫ్ట్‌ల వారీగా పని నిర్వహించాలని ఆదేశించారు.గ్రామాల్లో స్థానికంగా పని చేసే హమాలీలను సమకూర్చుకుని కొనుగోలు కేంద్రాల వద్దనే విధులు నిర్వహిస్తే మిల్లుల్లో దిగుమతికి ఆలస్యం కాదని రైతులకు సూచించారు. ధాన్యం దిగుమతి పూర్తయ్యిన వెంటనే మిల్లర్ అంగీకార పత్రం, ట్రక్ షీట్ తయారీ, ఓపీఎంఎస్ అప్లోడ్ ప్రక్రియలను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పూర్తి చేయాలని



ఆదేశించారు.దిగుమతిలో జాప్యం లేకుండా రెవెన్యూ అధికారులను ప్రత్యేకంగా నియమించినట్లు పేర్కొంటూ, వేగంగా ధాన్యం దిగుమతి పూర్తి చేయాలని మిల్లర్ యజమానులకు సూచించారు.రాబోయే ఖరీఫ్ సీజన్‌లో రైతులు సన్న వడ్ల సాగుపై దృష్టి పెట్టాలని, సన్న వడ్లకు ప్రభుత్వం బోనస్ కూడా అందిస్తోందని తెలిపారు. జిల్లాలో పండించే బియ్యం స్థానిక అవసరాలకు సరిపోతుందని, ప్రస్తుతం రేషన్ దుకాణాలకు ఇతర జిల్లాల నుంచి సన్న బియ్యం దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని పేర్కొన్నారు.ఈ తనిఖీల్లో జిల్లా పౌర సరఫరాల అధికారి తనూజ, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీ స్టాళ్లను లను ఆకస్మికంగా తనకీ చేసిన ఎస్ఐ చంద్రకుమార్

# టి దుకాణాలలో స్మోకింగ్ జోన్లను ఎత్తివేయండి



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మే 15 (లోకల్ గైడ్ తెలంగాణ)టీ షాపులలో సిగరెట్లు తాగడానికి ప్రత్యేకంగా గదులను కేటాయించవద్దని ఎస్సై చంద్రకుమార్ టి షాపుల యజమానులకు ఆదేశాలు జారీ చేశారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలో పలు టీ షాపులలో స్మోకింగ్ జోన్లను ఆకస్మికంగా తనిఖీ



చేశారు.యువత చెడు మార్గాలకు దారి తీసే విధంగా సిగరెట్లు పీలుస్తున్నారని తద్వారా యువత ఆరోగ్యం చెడిపోతుందని మత్తుకు బానిసలై చెడు మార్గాలకు దారి తీసే విధంగా ఉన్నటువంటి స్మోకింగ్ రూమ్ లను ఎత్తివేయాలని ఆదేశించారు. ఇకనుండి తరచూ దాడులు నిర్వహిస్తామని ఎట్టి పరిస్థితుల్లో సపరేట్ గదులు ఏర్పాటు చేసి సిగరెట్లు విక్రయిస్తే ఉపేక్షించేది లేదని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం సిగరెట్లు పీల్చుతున్న యువతకు కౌన్సెలింగ్ నిర్వహించారు. యువత చక్కగా చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వెయ్యాలే తప్ప ఇలాంటి సిగరెట్ , మత్తు పదార్థాలు ఇతర వ్యసనాలకు బానిసలు కావద్దని సూచించారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పశు వైద్యశాల ఆవరణలో షెడ్ల నిర్మాణానికి కలెక్టర్ రాజర్షిషా ఆదేశం



నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 15 లోకల్ గైడ్ జిల్లా కేంద్రంలోని పశువైద్యశాల ఆవరణను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం సందర్శించారు. పశువైద్యశాల వెనుక భాగంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కాంపౌండ్ వాల్‌ను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ చెక్‌పోస్టుల వద్ద స్వాధీనం చేసుకుంటున్న పశువుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టుబడిన పశువులను నేరుగా గోశాలలకు తరలించడం వల్ల అక్కడ స్థల సమస్యలు నిర్వహణ ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్య పరిష్కారానికి పశువైద్యశాల ఆవరణలోని ఖాళీ స్థలంలో తక్షణమే షెడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్వాధీనం చేసుకున్న పశువులను ఈ తాత్కాలిక షెడ్లలో ఉంచి, వాటికి అవసరమైన వెటర్నరీ వైద్య పరీక్షలు, చికిత్స అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య శాఖ అధికారి రామారావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# : రికార్డు స్థాయిలో 2.18 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

తప్పుడు వార్తలతో రైతుల్లో ఆందోళన సృష్టించవద్దు

రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు... ప్రభుత్వం పూర్తి స్థాయిలో పంటను కొనుగోలు చేస్తుంది



ఖమ్మం, మే-15:లోకల్ గైడ్ :ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 2.18 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.వివిధ దినపత్రికల్లో మే 15న శుక్రవారం రోజున మొక్కజొన్న కొనుగోలు, లిఫ్టింగ్‌లో జాప్యం జరుగుతోందంటూ ప్రచురితమైన వార్తలు అసంపూర్ణ సమాచారం ఆధారంగా ప్రచురించబడినవని జిల్లా కలెక్టర్ రిజాయిండర్ జారీ చేశారు.జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లా యంత్రాంగం, టీజీ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో సజావుగా కొనసాగుతోందని తెలిపారు. యాసంగి సీజన్ 2025-26లో భారీ స్థాయిలో దిగుబడులు రావడంతో కొన్ని కొనుగోలు కేంద్రాల వద్ద లోడెడ్ వాహనాల కదలికలో తాత్కాలిక ఒత్తిడి ఏర్పడిందన్నారు. అధిక స్టాక్ నిల్వలు, పరిమిత అన్‌లోడింగ్ స్థలాల కారణంగా కొంత ఆలస్యం చోటుచేసుకున్నప్పటికీ, సమస్య పరిష్కారానికి యంత్రాంగం అత్యంత ప్రాధాన్యతతో చర్యలు తీసుకుంటోందన్నారు.జిల్లాలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 2.18 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు జరిగిందని, గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో కొనుగోళ్లు జరగలేదని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అదనపు రవాణా వాహనాలు ఏర్పాటు చేయడం, ప్రత్యామ్నాయ గోదాములు, నిల్వ కేంద్రాలు సిద్ధం చేయడం జరుగుతోందన్నారు.కొనుగోలు కేంద్రాల పనితీరును జిల్లా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాల ప్రకారం కొనుగోళ్లు కొనసాగుతున్నాయని తెలిపారు.జిల్లాలో మొక్కజొన్న, వరి పంట పండించిన రైతులకు ఏదైనా సమస్యలు ఉంటే తెలియజేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1077 ను ఏర్పాటు చేశామని, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యం, మొక్కజొన్న పంటకు ఎవరైనా కోతలు విధించిన లేక ఏ ఇతర సమస్య ఉన్న వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.రైతులు అసత్య, అసంపూర్ణ వార్తలను నమ్మవద్దని, ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని ఆ రిజాయిండర్ లో స్పష్టం చేశారు.

# నిర్మల్ పోలీస్...మీ పోలీస్

## హత్యాయత్నం కేసులో నిందితుడికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 2000 రూపాయల జరిమానా విధించిన జిల్లా గౌరవ జడ్జి శ్రీమతి శ్రీవాణి గారు

నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 15 (లోకల్ గైడ్):నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యాయత్నం కేసులో నిందితుడికి జిల్లా గౌరవ జడ్జి శ్రీమతి శ్రీవాణి గారు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష తో పాటు 2000 రూపాయల జరిమానా విధించారు.కేసు వివరాల ప్రకారం, ఫిర్యాదుదారు బత్తిని గంగామణి,సోఫీనగర్, నిర్మల్ నివాసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, పన్నాల రాజు వయసు 26 సంవత్సరాలు, వృత్తి ఆటో డ్రైవర్, స్వగ్రామం బూర్కపల్లి నేరడిగొండ, ప్రస్తుతం బైల్ బజార్, నిర్మల్ నివాసిపై నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఐపీసీ సెక్షన్ 307 కింద కేసు నమోదు చేయబడింది. విషయం ఏమనగా బత్తిని రాజారాం అనే వ్యక్తి, పన్నాల రాజు అనే వ్యక్తికి ఫైనాన్స్ లో కొంత డబ్బులు అప్పుగా ఇప్పించాడు. పన్నాల రాజు తిరిగి ఆ ఫైనాన్స్ డబ్బులు సరిగా చెల్లించకపోవడం వల్ల ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరిగి, చివరికి బత్తిని రాజారాం పై పన్నాల రాజు కత్తితో పొడిచి హత్యాయత్నం ప్రయత్నం చేశాడు.ఈ మేరకు నిర్మల్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది.కేసును విచారించిన గౌరవ జిల్లా సెషన్స్ జడ్జి శ్రీమతి శ్రీవాణి గారు నిందితుడిని దోషిగా నిర్ధారిస్తూ 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ సందర్భంగా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ... సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకోలేరని ఎస్పీ తెలిపారు.. నిర్మల్ పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్ష లు పడేలా చేస్తారని సూచించారు. పోలీసు శాఖ ప్రజల భద్రతకు కట్టుబడి, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటూ, న్యాయస్థానాల ద్వారా శిక్షలు పడటానికి తగిన సాక్షులను న్యాయస్థానాలలో ప్రవేశపెట్టటానికి నిర్మల్ పోలీసులు కృషి చేస్తున్నారు.. నిందితుడి శిక్ష పడడంలో కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.వినోద్ రావు,విచారణ అధికారులు జీ= రాజు (ఎస్ఐ), కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ కే.రమేష్ (ఎస్ఐ), ప్రభాకర్ ఎజ, ఆర్.అనిల్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారిని సన్మానించిన పోచంపల్లి రమణారావు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మే 15. (లోకల్ గైడ్)తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణ రావు ఆధ్వర్యంలో మాజీ కేంద్రమంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సముద్రాల వేణుగోపాల చారి ని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమములో జిజ్ఞాస ఆర్ట్స్ కల్చర్ హెరిటేజ్ సొసైటీ అధ్యక్షురాలు గాయత్రి వరిగొండ, సంఘ సమాఖ్య రాష్ట్ర సహ కోశాధికారి గూడ రాజేశ్వరరావు, ప్రచార కార్యదర్శి గూడా జయరాం పాల్గొన్నారు.

## . మంత్రి తుమ్మల గారిని క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన నేతలు కార్యకర్తలు ఉద్యోగులు



'లోకల్ గైడ్' ఖమ్మం'.మంత్రిగా తుమ్మల గారు నలబై ఏళ్ల ప్రస్థానం సందర్భంగా తుమ్మల గారినీ కలిసి శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు

### మంత్రి తుమ్మల కామెంట్స్....

..శ్రీ రామచంద్రుడు ఆశీర్వాదంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి చేసే భాగ్యం దక్కింది .ఖమ్మం ప్రజలు ఇచ్చిన గౌరవం ప్రతిష్ట కీర్తి నిలబడేలా నా రాజకీయం తప్ప తల దించే పని చేయను.కులాలకు అతీతంగా మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా పేదలు బడుగు వర్గాల వారికి మా కార్యాలయం ఎదురు చూస్తుందినా కోసం నా కుటుంబం కోసం పని చేయను నన్ను అక్కున చేర్చుకున్న ప్రజల కోసం చివరి శ్వాస వరకు పనిచేస్తా.శాలువాలతో బోకేలతో నాకు సంతృప్తి ఉండదు నా మనుషులు శభాష్ అనేలా పేరు తెచ్చుకుంటే నాకు సంతృప్తి.మీరు రూమర్స్ నమ్మొద్దునేను మొహం మీద అనే అలవాటు ఎందుకంటే నా మనుషులు ఇంకా ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని నా తపన. నిజాయితీ నిబద్ధత గల నాయకులకు ప్రజల ఆదరణ ఉంటుంది.ప్రజా సేవలో నిజాయితీగా తుమ్మల మనుషులుగా మంచి పేరు తెచ్చుకోవాలి

## శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

అక్రమ గోవుల రవాణాపై కఠిన చర్యలు

బార్డర్ చెక్‌పోస్టుల వద్ద 24 గంటల నిఘా

పోలీసు, రెవెన్యూ, వెటర్నరీ శాఖల సమన్వయంతో ప్రత్యేక తనిఖీలు




నారాయణపేట మే 15:'లోకల్ గైడ్' నారాయణపేట: రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షించడంతో పాటు అక్రమ గోవుల రవాణాను పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశించారు.శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు, రెవెన్యూ అధికారులు, వెటర్నరీ డాక్టర్లతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా అమలు చేయాల్సిన భద్రతా చర్యలు, చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు, పశువుల రవాణాపై నిఘా తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... బక్రీద్ పండుగను ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో సోదరభావంతో జరుపుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమంగా గోవులను తరలించినా, నిబంధనలకు విరుద్ధంగా వాహనాలలో రవాణా చేసినా సంబంధిత వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా పరిధిలోని బోర్డర్ చెక్‌పోస్టుల్లో 24ఐ7 పోలీసు సిబ్బందితో పాటు వెటర్నరీ డాక్టర్లు కూడా అందుబాటులో ఉండి తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా మక్తల్, మద్దూర్, కోస్గి సంతలు జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సూచించారు.పశువుల రవాణా సమయంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం సరైన అనుమతి పత్రాలు మరియు "ఫిట్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్" సర్టిఫికేట్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.అక్రమ రవాణాలో పట్టుబడిన ఆవులు, లేగ దూడలను తాత్కాలిక గోశాలల్లో ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మున్సిపల్ ప్రాంతాల్లో అనుమతి పొందిన వధశాలల్లో మాత్రమే కార్యకలాపాలు నిర్వహించాలని, వధ అనంతరం మిగిలే వ్యర్థాలను అదే రోజు తొలగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యర్థాలను ఎక్కడ వేయాలో ముందుగానే మున్సిపల్ అధికారులు గుర్తించి అక్కడే గోతి తీసి పూర్చి వేయాలని ఆదేశించారు.అలాగే సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు, వదంతులు వ్యాప్తి చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. జిల్లాలో ఎక్కడైనా అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100కు సమాచారం అందించాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పెట్రోలింగ్ అధికారులను ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్ ఆర్డీఓ రమేష్, సిఐ లు శివ శంకర్, సైదులు, రామ్ లాల్, భగవంత్ రెడ్డి, ఎస్ఐ లు రెవెన్యూ శాఖ అధికారులు, వెటర్నరీ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు ఫోన్ల పంపిణీ. సూపర్వైజర్ అరుణ జ్యోతి.



మిడ్జిల్. మే 15:( లోకల్ గైడ్ ):మెరుగైన సేవల కోసం అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ చేసినట్లు అంగన్వాడి సూపర్వైజర్ అరుణ జ్యోతి అన్నారు శుక్రవారం మండలంలోని మిడ్జిల్.మసి గుండ్లపల్లి. మల్లాపూర్. బోయిన్పల్లి.మర్లబాయి తండా. వేముల. ఇదులాబాయి తండా. గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అంగన్వాడీలకు మెరుగైన సేవలు కోసం హూ ఇస్ ద గ్రామల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ ఏజెంట్లు ఆధ్వర్యంలో స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేస్తున్నట్లు సూపర్వైజర్ అరుణ జ్యోతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు శంకర్. గోదా శ్రీశైలం. రాజు నాయక్. శశికళ. ధర్మ నాయక్. లతోపాటు. టీచర్లు రాణి. స్వరూప. అనిత. మంజుల. మాధవి. నర్మద. తదితర గ్రామాల ఏజెంట్లు పాల్గొన్నారు

## మంత్రి తుమ్మలని సత్కరించిన డాక్టర్ జీవీ మురళి



ఖమ్మం మే 15:లోకల్ గైడ్ :ఖమ్మం నగరం: ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ని తెలంగాణ హాస్పిటల్ అధినేత డాక్టర్ జి వి మురళి ఖమ్మం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలసి సాలువతో సత్కరించారు తుమ్మల రాజకీయ ప్రజా జీవితంలో ప్రవేశించి 44 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా తుమ్మలకి అభినందనలు తెలియజేశారు ఈసందర్భంగా డాక్టర్ జి వి మురళి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్దే ధ్యేయంగా ప్రజాసేవలో ముందుకుసాగుతున్న మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పలువురు ముఖ్యమంత్రులు ప్రభుత్వాల ఆధ్వర్యంలో మంత్రిగా పనిచేసి పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని ఉమ్మడి ఖమ్మం జిల్లాలోప్రభుత్వ పాఠశాలలు ఆసుపత్రి భవనాలు నిర్మించి విద్యా వైద్య అభివృద్ధికి కృషి చేశారని గ్రామీణ ప్రాంతాలలో ప్రాజెక్టులు లిఫ్ట్ ఇరిగేషన్లు కాలువలు నిర్మించి రైతు నేస్తం గా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేశారని గ్రామీణ పట్టణ ప్రాంతాలలో మంచినీటి సౌకర్యం కల్పిస్తూ ప్రజల దాహార్తిని తీర్చారని పేదలకు ఇండ్ల స్థలాలు పక్కా గృహాలు నిర్మించి పేదలకు గూడు కల్పించారని గ్రామీణ పట్టణ ప్రాంతాలలో రోడ్లు రహదారులు ప్రభుత్వ భవనాలు నిర్మాణంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి బాటలు వేశారని డాక్టర్ జీ. వి మురళి అన్నారు ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చరిత్ర పుటలలో తుమ్మలకు ప్రత్యేక పేజీ ఉంటుందని డాక్టర్ జీ. వీ మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రముఖ వైద్యులు న్యూరో సర్జన్ డాక్టర్ హరిప్రసాద్, డాక్టర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## జడ్చర్ల నియోజకవర్గం పోలేపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలకు 5జి మొబైల్ పంపిణీ కార్యక్రమం...

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గారి ఆదేశాల మేరకు...



జడ్చర్ల మే 15(లోకల్ గైడ్ ):తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ పంచాయతి రాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క గారి అంగన్వాడి టీచర్లకు పరిపాలన సౌలభ్యం మేరకు నూతనంగా 5జి ఫోన్ లను పంపిణీ కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారు ఈరోజు అంగన్వాడి టీచర్లకు 5జి ఫోన్లు పంపిణీ లో భాగంగా అంగన్వాడి సిడిపిఓ కల్పన మేడం గారు బూత్126/127/128 లెవెల్ ఆఫీసర్లకు 5జి ఫోన్ లను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయా బూతులకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ పంచాయతి రాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క గారు మరియు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గారి ఆదేశాల మేరకు అంగన్వాడి టీచర్లకు పరిపాలన సౌలభ్యం మేరకు నూతనంగా 5జి ఫోన్ లను పంపిణీ కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారు ఈరోజు అంగన్వాడి టీచర్లకు 5జి ఫోన్లు పంపిణీ లో భాగంగా అంగన్వాడి సిడిపిఓ కల్పన మేడం గారు బూత్126/127/128 లెవెల్ ఆఫీసర్లకు 5జి ఫోన్ లను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరియు గ్రామ కార్యదర్శి ఆయా బూతులకు సంబంధించిన అంగన్వాడి టీచర్స్ 1)కల్పన 2)వసంత 3) నరసమ్మ 4) నాగమణి 5) వసంత బూతులకు సంబంధించిన నాయకులు రవీందర్ గౌడ్, నాగోజి,నక్క రాఘవేందర్, యాదగిరి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# నిర్మల్ పోలీస్...మీ పోలీస్ 24 గంటల్లో హత్య కేసు చేదన


భార్యను హత్య చేసి దానిని అత్యాచారం, దోపిడీగా చిత్రీకరించేందుకు యత్నించిన భర్త అరెస్ట్

మహిళలపై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

------ నిర్మల్ డీఎస్పీశ్రీనివాస్ హెచ్చరిక




నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 15 (లోకల్ గైడ్):ఖానాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసును నిర్మల్ పోలీసులు 24 గంటల్లో చేధించారు.మొదటగా మృతురాలు నల్ల మౌనిక అదృశ్యమైనట్లు తేదీ 09-05-2026 న మామడ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేయబడింది.అనంతరం తేదీ 14-05-2026 న ఖానాపూర్ మండలం కొత్త తర్లపాడు అటవీ ప్రాంతంలో మృతదేహం లభ్యమవడంతో కేసు హత్య కేసుగా మారింది.దర్యాప్తులో మృతురాలి భర్త నల్ల అరుణ్ తన భార్యను అదనపు కట్న వేధింపులు, కుటుంబ విభేదాలు, అక్రమ సంబంధాల నేపథ్యంలో పథకం ప్రకారం అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి గొంతు నులిమి హత్య చేసినట్లు వెలుగులోకి వచ్చింది.హత్య అనంతరం తనపై అనుమానం రాకుండా ఉండేందుకు గుర్తు తెలియని వ్యక్తులు అత్యాచారం చేసి హత్య చేసి, బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులు దోచుకెళ్లినట్లుగా నమ్మించే విధంగా ఘటనాస్థలాన్ని మార్పులు చేసినట్లు విచారణలో తేలింది. అనంతరం మృతురాలి బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్, ఇతర వస్తువులను దాచిపెట్టి, మామడ పోలీస్ స్టేషన్‌లో తప్పుడు మిస్సింగ్ ఫిర్యాదు ఇచ్చినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు.ఈ కేసు ఛేదనలో సీసీ కెమెరా ఫుటేజ్, సాంకేతిక ఆధారాలు మరియు శాస్త్రీయ దర్యాప్తు కీలక పాత్ర పోషించాయి. పోలీసులు నిందితుడు నల్ల అరుణ్‌తో పాటు అతని తల్లిదండ్రులు నల్ల శ్రీనివాస్, నల్ల అదెల్లను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి సుమారు 5 తులాల బంగారు ఆభరణాలు, మోటార్ సైకిల్, సెల్‌ఫోన్, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన ఆస్తుల మొత్తం విలువ సుమారు రూ.8 లక్షలు.ఈ కేసును 24 గంటల్లో ఛేదించిన నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, ఖానాపూర్ ఇన్స్పెక్టర్ అజయ్, ఎస్సై రాహుల్,దర్యాప్తులో పాల్గొన్న పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.నిందితులపై దీమీ చట్టంలోని సంబంధిత సెక్షన్లు, కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.




## ముందస్తు అప్రమత్తతతో విపత్కర సమయాల్లో నష్ట నివారణ:


జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 15 (లోకల్ గైడ్): ముందస్తు అప్రమత్తత ద్వారానే విపత్కర సమయాల్లో నష్టపోకుండా ఉండగలుగుతామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. భవిష్యత్తులో వచ్చే విపత్తులను ఎదుర్కొనేందుకు సన్నద్ధతపై నిర్వహించనున్న మార్క్ ఎక్సర్సైజ్ వివరాలను హైదరాబాద్ నుండి కేంద్ర పర్యావరణ విపత్తు సంస్థ మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్స్ డైరెక్టర్ నుండి మేజర్ జనరల్ సుధీర్ బేహోల్, ప్రిన్సిపల్ సెక్రటరీ రెవెన్యూ హరిచందన దాసరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 18వ తేదీన, వై ఎస్ ఆర్ కాలనీలో విపత్కర పరిస్థితులు ఎదుర్కొనేలా మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు అంతా భాగస్వామ్యం అవ్వాలని అన్నారు. ఇటువంటి ముందస్తు సన్నద్ధత ద్వారా ప్రజల్లో విపత్కర పరిస్థితుల సమయాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై అవగాహన ఏర్పడుతుందని అన్నారు. ముందస్తు చర్యల వల్ల ఆస్తి, ప్రాణ నష్టాలు జరగకుండా కాపాడుకోగలుగుతామని తెలిపారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, అగ్నిమాపక శాఖ అధికారి ప్రభాకర్, సిపిఓ జీవరత్నం, డిఎంహెచ్ఓ రాజేందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు నిర్వహణలో మాక్ డ్రిల్స్ స్పందన కీలకం దాసరి హరిచందన ఐఏఎస్, కార్యదర్శి, రెవెన్యూ డి.ఎం.



హనుమకొండ టౌన్,మే15(లోకల్ గైడ్ న్యూస్):హన్మకొండవరదలు, పారిశ్రామిక ప్రమాదాలు, అటవీ అగ్ని ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కోవడంలో వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడంలో మాక్ డ్రిల్స్ కీలక పాత్ర పోషిస్తాయని రాష్ట్ర రెవెన్యూ విపత్తు నిర్వహణ కార్యదర్శి దాసరి హరిచందన అన్నారు. టేబుల్‌టాప్ ఎక్సర్‌సైజ్‌కు సంబంధించి పలు జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు జిల్లాల యంత్రాంగంతో శుక్రవారం హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రిటైర్డ్ మేజర్ జనరల్ సుధీర్ బాహల్, రాష్ట్ర అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్ లతో కలిసి రెవెన్యూ డిజాస్టర్ మేనేజ్మెంట్ సెక్రటరీ దాసరి హరిచందన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూమే 18న వివిధ జిల్లాల్లో రాష్ట్ర స్థాయి మాక్ ఎక్సర్‌సైజ్‌లు జరగన్నాయి తెలిపారు.2025 డిసెంబర్ లో నిర్వహించిన మాక్ డ్రిల్స్ విపత్తు పరిస్థితుల్లో వివిధ శాఖల నుండి త్వరిత స్పందన మరియు సమన్వయ సేవలను నిర్ధారించడంలో ఎంతో ఉపయోగపడ్డాయని కార్యదర్శి అన్నారు. ఇటువంటి మాక్ డ్రిల్స్ క్షేత్ర స్థాయిలో లోపాలను గుర్తించడంలో సహాయపడతాయని మరియు శాఖలు క్రమబద్ధమైన పద్ధతిలో ప్రణాళిక, సంసిద్ధతను మెరుగుపరచుకోవడానికి అవకాశం కల్పిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ శ్రీ విక్రమ్ సింగ్ మాన్ మాట్లాడుతూ మే 18న జరిగే వరదలు, పారిశ్రామిక ప్రమాదాలు మరియు అటవీ అగ్ని ప్రమాదాలపై మాక్ ఎక్సర్‌సైజ్‌లలో దాదాపు 60 శాఖలు, కేంద్ర ఏజెన్సీలు పాల్గొంటాయని చెప్పారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ( ఎన్డిఎంఏ) సహకారంతో తెలంగాణ 2025 డిసెంబర్‌లో వరదలు పారిశ్రామిక ప్రమాదాలపై మొదటిసారి మాక్ డ్రిల్స్ నిర్వహించిందని, ఇది అంతర్-శాఖ సంసిద్ధతను విపత్తులకు త్వరిత స్పందనను గణనీయంగా బలోపేతం చేసిందని ఆయన అన్నారు. 2026 సంవత్సరానికి వరదల సంబంధిత మాక్ డ్రిల్స్ 13 జిల్లాల్లో, పారిశ్రామిక ప్రమాద డ్రిల్స్ ఐదు జిల్లాల్లో, అటవీ అగ్ని మాక్ డ్రిల్స్ నాలుగు జిల్లాల్లో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఎక్సర్‌సైజ్‌ల విజయవంతమైన నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అన్ని శాఖలను ఆయన ఆదేశించారు. న్యూఢిల్లీ నుండి వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్న ఎన్డిఎంఏ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ సుధీర్ బాహల్ (రిటైర్డ్ మేజర్ జనరల్), వరదలు, పారిశ్రామిక ప్రమాదాలు అటవీ అగ్ని పరిస్థితుల సమయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీల పాత్రలు బాధ్యతలపై వివరణాత్మక ప్రజెంటేషన్ ఇచ్చారు. 18న జరిగే రాష్ట్ర స్థాయి మాక్ డ్రిల్స్ ఏర్పాట్లకు సంబంధించి ఆయన అనేక సూచనలు చేశారు. ఈ ప్రజెంటేషన్‌లో అంతర్-శాఖ సమన్వయం, ప్రణాళిక, ఇన్సిడెంట్ రెస్పాన్స్ సిస్టమ్ మార్గదర్శకాలు, సహాయ శిబిరాల ఏర్పాటు, ఆసుపత్రి సంసిద్ధత, అటవీ అగ్ని ప్రమాదాలను ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన నివారణ చర్యల గూర్చి వివరించడం జరిగింది.హనుమకొండ కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యా రు.ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జి డబ్ల్యూ ఎం సి కాజీపేట డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ భూక్య సంజీవ్, డీడబ్ల్యూవో విశ్వజ, మెప్మా కోఆర్డినేటర్ రజిత రాణి, హనుమకొండ ఏసిపి నరసింహారావు, జి డబ్ల్యూ ఎం సి అగ్నిమాపక శాఖ అధికారి శంకర్ లింగం, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి రవి, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\